ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -214 పేజీలు - 12 వెల - 03/- గురువారం13 నవంబర్ 2025

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

## అన్నమయ్య జిల్లా దేవగుడిపల్లి గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు






- 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని వెల్లడి
- గృహ నిర్మాణానికి ముస్లింలకు రూ.50 వేల అదనపు సాయం ప్రకటన
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.900 కోట్ల బిల్లులను చెల్లిస్తామని హామీ
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం
- ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా మరో 5.9 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు
- ఇంటింటికీ సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ అందిస్తామన్న ముఖ్యమంత్రి

అన్నమయ్య, **నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు మిగతా 2లో.

# దర్యాప్తు ముమ్మరం

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ...

### ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష –దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ

న్యూఢిల్లీ, **నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మిగతా 2లో.



# మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం

### భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు

### రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మిగతా 2లో.

# ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం

- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- విశాఖ పెట్టుబడుల సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు
- జీ20 దేశాల ప్రతినిధులు కూడా: లోకేశ్
- నేటి ఉదయం 9కి సంచలన పెట్టుబడి ప్రకటన.. ఎక్స్‌లో మంత్రి ఆసక్తికర పోస్ట్

2లో.



# అడవుల మధ్యలో వారసత్వ భూములెలా వచ్చాయి?

- పెద్దిరెడ్డి కుటుంబానికి అటవీ భూములా
- దీని వెనుక ఎవరి పాత్ర ఏంటో తేల్చండి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

అమరావతి, **నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** “అటవీ శాఖ మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి అడవి మధ్యలో ఉన్న భూమి వారసత్వంగా వచ్చిందని చెబుతున్నారు. అసలు అడవుల మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చింది? ఈ భూమి ఎలా.. మిగతా 2లో.



# మెడికల్ కాలేజీలపై వైసీపీర్యాలీలు

2లో.

- గుంటూరులో అంబటి రాంబాబు రచ్చ
- బారికేడ్లు తోసేసి.. కానిస్టేబుళ్లను మోచేత్తో నెట్టేసి
- ర్యాలీకి అనుమతి లేదన్న పోలీసులపై దురుసు ప్రవర్తన





# ఈ నెల 21లోగా హాజరవుతా...

- సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్
- యూరప్ పర్యటన తర్వాత నవంబర్ 14న హాజరుకావాలన్న కోర్టు
- తొలుత వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన జగన్

2లో.

# సమాజానికి ఋణం తీర్చుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత

### రాయలసీమ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ సజీర్

### ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)** రాయలసీమ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ సజీర్ మాట్లాడుతూ, తమను తీర్చిదిద్దిన విద్యాసంస్థకు, సమాజానికి ఋణం తీర్చుకోవడం ప్రతి విద్యార్థి ప్రాథమిక కర్తవ్యం అని పేర్కొన్నారు.వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తూ, తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి మిగతా 2లో.

# తప్పు చేశా.. క్షమించండి

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారంపై సినీనటుడు ప్రకాష్ రాజ్

2లో.



## ఈ నెల 21లోగా హాజరవుతా...

### సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్

అమరావతి, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)

అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత జగన్ ఈ నెల 21వ తేదీలోగా హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ఎదుట హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన మెమోను జగన్ ఉపసంహరించుకున్నారు.వివరాల్లోకి వెళితే, అక్టోబర్‌లో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక నవంబర్ 14న కచ్చితంగా వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. ఈ గడువు సమీపిస్తున్న వేళ, ఈ నెల 6న వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఆయన మెమో దాఖలు చేశారు.మంగళవారం ఈ మెమోపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్‌కు మినహాయింపు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి విచారణకు ఆయన హాజరుకావాల్సిందేనని స్పష్టం చేస్తూ కౌంటర్ దాఖలు చేసింది. దీనిపై జగన్ తరపు న్యాయవాది జి. అశోక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... హైకోర్టు గతంలోనే ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరమనే ఉద్దేశంతోనే మినహాయింపు కోరామని, అంతేకానీ కోర్టుకు హాజరయ్యేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.అనంతరం, తాము ఈ నెల 21వ తేదీలోగా కోర్టు ముందు హాజరవుతామని పేర్కొంటూ కొత్త మెమో దాఖలు చేస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, గతంలో దాఖలు చేసిన మినహాయింపు మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సమాజానికి ఋణం తీర్చుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత









(మొదటి పేజీ తరువాయి)

రాగానే ఎన్ ఎస్ సి సివిద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్, అనంతరం స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రగతిని వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకట బసవరావు వివరించారు. రాయలసీమ యూనివర్సిటీ స్థాపన తర్వాత తొలిసారిగా గవర్నర్ స్వయంగా విచ్చేయడం విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎ.ఎం. గ్రీన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ %౬% ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రామకుమార్కు గవర్నర్ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. స్నాతకోత్సవాన్నుద్దేశించి రామకుమార్ మాట్లాడుతూ, దేశ ప్రగతి రథానికి విద్యార్థులే చోదకశక్తి కావాలి అని సూచించారు. తదుపరి గవర్నర్ బంగారు పతకాలను ప్రదానం చేశారు. నాణ్యమైన బోధన, పరిశోధనలతో రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని ఆయన ప్రశంసించారు. ఆధునిక సాంకేతికతల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకట బసవరావు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు, రెక్టర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ గవర్నర్ను సన్మానించారు. వివిధ కోర్సుల్లో పి.జి. మరియు పి హెచ్ డి పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. జాతీయ గీతంతో స్నాతకోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, ఎస్.పి. విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ**

మరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. "దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. ఇది గడిచిన నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

## అడవుల మధ్యలో వారసత్వ భూములెలా వచ్చాయి?

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు చేతులు మారింది.. ఇందులో ఎవరి పాత్ర ఎంత అనేదానిపై నివేదికలు తయారు చేయండి" అని ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేటలో పెద్దిరెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై బుధవారం అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ (పీఓఆర్), చార్జిషీటు దాఖలు చేశామని అధికారులు ఆయనకు చెప్పారు. ఆక్రమణలను తొలగించి స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో కేసుల విచారణ దాఖలు చేశామన్నారు. పీఓఆర్, విజిలెన్స్ నివేదికపై చర్చించిన పవన్.. 'అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలను శాఖ వెబ్‌సైట్‌లో వెల్లడించాలి. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేయండి. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుత సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయి వంటి వివరాలు ప్రజలకు తెలియాలి" అని పవన్ ఆదేశించారు. "అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉంది. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే....కఠిన చర్యలకు ఉపక్రమించండి. మంగళంపేట అటవీ భూముల వ్యవహారం చూస్తే.. చట్టం కఠినంగా ఉన్నా.. అమలు లేకపోవడం వల్లే ఆక్రమణలు జరిగినట్టు కనిపిస్తోంది" అని పవన్ అభిప్రాయపడ్డారు. "పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి 2024 ఎన్నికల్లో ఈ అటవీ భూముల గురించి అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారనే అంశం నా దృష్టికి వచ్చింది. దీనిపై న్యాయ నిపుణుల సలహా ప్రకారం ముందుకు వెళ్లాలి. అలాగే రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45.80 ఎకరాలు వాళ్ల ఆధీనంలో ఉంటే.. వెబ్‌ల్యాండ్‌లోకి వచ్చేసరికి 77.54 ఎకరాలుగా చూపారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్న విషయాన్ని కూడా పరిశీలించాలి" అని ఆదేశించారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఇల్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ-ఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుండా ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ---+ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీలపై వైసీపీర్యాలీలు



అమరావతి, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)

మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరసన ర్యాలీలకు స్పందన అంతంతమాత్రంగానే ఉంది. అనంతపురం, శింగనమల, కడప, విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, సత్తెనపల్లి, గుంటూరు, విజయనగరం, పుంగనూరు, తిరుపతి తదితర నియోజకవర్గాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో ఆ పార్టీ ముఖ్యనేతలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక మోస్తరుగా ర్యాలీలు జరిగాయి. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించేందుకు విడుదల చేసిన ఉత్తర్వును రద్దు చేసుకోవాలని, ప్రభుత్వమే నేరుగా వైద్యకళాశాలలను నిర్మించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. కాగా, గుంటూరులో ర్యాలీ సందర్భంగా వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. ర్యాలీకి అనుమతి లేదన్న పోలీసులపై తన ప్రతాపం చూపిస్తూ దౌర్జన్యం చేశారు. పట్టాభిపురంలోని స్వామి థియేటర్ సెంటర్ నుంచి ఆర్వోవో కార్యాలయం వరకు వైసీపీ నేతలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసేసి అడ్డొచ్చిన పోలీసులను తన మోచేతితో నెట్టేశారు. ర్యాలీకి అనుమతి లేదన్న పోలీసులకు వేలు చూపిస్తూ 'ఆపటానికి నువ్వెవరు... ఏం చేస్తావ్' అంటూ పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. అనంతరం కార్యకర్తలతో ర్యాలీగా ముందుకు సాగారు.౦

## ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం

- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్
- విశాఖ పెట్టుబడుల సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు
- జీ20 దేశాల ప్రతినిధులు కూడా: లోకేశ్
- నేటి ఉదయం 9కి సంచలన పెట్టుబడి ప్రకటన.. ఎక్స్‌లో మంత్రి ఆసక్తికర పోస్ట్



న్యూఢిల్లీ, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్రంలో పెట్టుబడుల వేగం ఎంతో పెరిగిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ట్రిలియన్ డాలర్ల (లక్ష కోట్ల డాలర్లు) పెట్టుబడులను ఆకర్షించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వ పాలనలో గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండగా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందని, అలాగే ఏపీలో నమో (నాయుడు, మోదీ) ప్రభుత్వం ఉందని తెలిపారు. పెట్టుబడిదారులు ఏపీని ఎంచుకునేందుకు మూడు కారణాలున్నాయని, అందులో మొదటిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. రెండోది చంద్రబాబు సమర్థ నాయకత్వం.. మూడోది పరిపాలన అని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. శు క్ర, శనివారాల్లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుపై ఢిల్లీలోని ఏపీభవన్‌లో బుధవారం నిర్వహించిన కర్టెన్‌రైజర్ ప్రెస్‌మీట్‌లో మంత్రి లోకేశ్ మాట్లాడారు. 'భాగస్వామ్య సదస్సు సమయంలో రూ. 2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తాం. ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షించాలని చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. కష్టపడి వారి విధానంలో పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు వచ్చాయి. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీగా గుర్తించిన తొలి రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. వచ్చే మూడేళ్లలో 50 వేల హోటల్ గదులు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. చంద్రబాబుకు సింగపూర్‌తో మంచి అనుబంధం ఉంది. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు రానున్నారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, జీ20 దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. సదస్సులో మొత్తం 48 సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకేతిక సెషన్లు, 3 స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్రానికి సంబంధించిన సెషన్లు ఉంటాయి' అని వివరించారు.

**20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

'ఎన్నికల సమయంలో ప్రధానంగా ఆరు హామీలు ఇచ్చాం. మొదటి హామీ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. ఏ రాష్ట్రం ఇప్పటివరకు చేపట్టని ఎంప్లాయిమెంట్ మిషన్ ఇది. అందుకే మేం రూపొందించిన ప్రతి పాలసీ కూడా ఉద్యోగాల సృష్టికోసమే. ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పెట్టుకున్నాం. దేశంలోని ప్రముఖ 10 సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీల్లో 5 సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్రాజెక్టును స్థాపిస్తోంది. ఎన్టీపీసీ రూ. 1.65 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను అభివృద్ధి చేస్తోంది. రాష్ట్రం కోసం యువగళం పేరుతో చేసిన పాదయాత్రలో ఎదురైన సంఘటనలు నన్ను తీర్చిదిద్దాయి' అని లోకేశ్ తెలిపారు. ఆయన వెంట కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, సానా సతీశ్, తెన్నేటి కృష్ణప్రసాద్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

**టిల్మాన్ గ్లోబల్ 15 వేల కోట్ల పెట్టుబడులు**

న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ గ్లోబల్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ (టీజీహెచ్) ఏపీలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఢిల్లీలో యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సదస్సులో టిల్మాన్ ఏపీలో పెట్టుబడులపై అడోబ్ ఛైర్మన్ శంతను నారాయణ్ ప్రకటించారు. వెంటనే లోకేశ్ సమక్షంలో టీజీహెచ్ ఛైర్మన్-సీఈవో సంజీవ్ అహూజా ఎంవోయూ పత్రాలను ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు.

## తప్పు చేశా.. క్షమించండి

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారంపై సినీనటుడు ప్రకాష్ రాజ్

హైదరాబాద్, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్) : బెట్టింగ్ యాప్‌లకు ప్రమోట్ చేసి తప్పు చేశానని, తనని క్షమించాలని, మరోసారి అలాంటి పొరపాటు చెయ్యనని ప్రముఖ సినీనటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులో సిట్ విచారణకు ప్రకాష్‌రాజ్ బుధవారం హాజరయ్యారు. దాదాపు గంట సేపు ప్రకాష్‌రాజ్‌ను ప్రశ్నించిన సిట్ అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. సిట్ విచారణ అనంతరం ప్రకాష్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసి తప్పు చేశానని, ప్రజలు క్షమించాలని, మరోసారి ఇలాంటి పొరపాటు చేయనని అన్నారు. ఓ యాప్ ప్రమోషన్‌కు సంబంధించి 2016లో ఒప్పందం చేసుకొని ప్రచారం చేశానని, ఆ యాప్ తర్వాత బెట్టింగ్ యాప్‌గా మారిందని తెలిపారు. ఆ విషయం తెలిసి వెంటనే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నానని వివరించారు. ఆ ఒప్పందానికి సంబంధించిన సిట్ అధికారులకు అడిగిన వివరాలను అందజేశానని చెప్పారు. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల్లో ఎంతోమంది యువత పెద్ద ఎత్తున డబ్బు పెట్టి నష్టపోతున్నారని, ఫలితంగా వారి కుటుంబాలు కష్టాలు పడుతున్నాయని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. కష్టపడకుండా ఉచితంగా వచ్చే డబ్బు ఆశించవద్దని, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. కాగా, బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి నమోదైన రెండు కేసులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులకు సంబంధించి సినీ ప్రముఖులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాష్ రాజ్ తదితరులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే.

## మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు.వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ - మద్యం తాగి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు ఇప్పటికే గట్టి చర్యలు చేపట్టారు. బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, దీనిపై ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. రోడ్లు, నడకదారులు, పార్కులు, వ్యాపార దుకాణాల సముదాయాలు, శివారు ప్రాంతాలు మరియు వల్నరబుల్ ఏరియాలలో ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే వారిపై పబ్లిక్ న్యూసెన్స్ కింద పోలీసులు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కూడా ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపడతారని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు

**187 మంది లబ్ధిదారులకు 17న గృహాల అప్పగింత -నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
కర్నూలు నగర శివార్లలోని ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని, ఈ నెల 17న 187 మంది లబ్ధిదారులకు గృహాలను అప్పగించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించి, మరమ్మత్తులు, సదుపాయాలు, పనుల నాణ్యతలను తనిఖీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో కాలనీలో రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, రేషన్, పింఛన్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేశాం. లబ్ధిదారులు సౌకర్యవంతంగా నివసించేలా అన్ని చర్యలు తీసుకున్నాం, అన్నారు.
గృహాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించారని చెప్పారు. ఇటీవలి మంత్రులు నారాయణ, టీజీ భరత్ సమీక్షలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం మొత్తం 976 మందికి టిడ్కో గృహాలను అప్పగించాల్సి ఉందని, మొదటిదశలో ఈ నెల 17న 187 మందికి గృహాలు ఇచ్చి, అనంతరం ప్రతి వారం మిగిలిన లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, టిడ్కో ఈఈ సూర్య నారాయణ, డిఈలు గుప్తా, నరేష్, ఎంహెచ్ఓ నాగశివప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం

**డిసెంబర్ 13న జరిగే లోక్ అదాలత్‌కు సన్నాహకాలు ప్రారంభం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
జిల్లా కోర్టులో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి అధ్యక్షత వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సమన్వయంతో ఈ సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా వచ్చే నెల డిసెంబర్ 13న జరగబోయే నేషనల్ లోక్ అదాలత్ సన్నాహకాలను సమీక్షించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీకి దగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూసేకరణ మరియు సివిల్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.
జిల్లాలో ప్రతిరోజూ ప్రీ లోక్ అదాలత్‌లు నిర్వహించి, ఎక్కువ కేసులు త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయాలని ఆయన సూచించారు.
ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, ఏడవ అదనపు జిల్లా జడ్జి లక్ష్మీరాజ్యం, సిబిఐ కోర్టు జడ్జి శోభారాణి, పోక్సోకోర్టు జడ్జి రాజేంద్ర బాబు, ఏసీబీ కోర్టు జడ్జి శ్రీవిద్య, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, సీనియర్ సివిల్ జడ్జిలు మల్లేశ్వరి, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజనమ్మ, అపర్ణ, అనిల్‌కుమార్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల సాకారం దిశగా ప్రభుత్వం కృషి

**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్లూరు మండలం చింతలముని కాలనీ 35వ వార్డులో గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎమ్మెల్యే గౌరు చరిత పాల్గొన్నారు.
ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయించబడుతుందని తెలిపారు. అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తోందని వివరించారు.
బీసీ, ఎస్సీలకు ?50,000, ఎస్టీలకు ?75,000 అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయడం ద్వారా పేదల భారం తగ్గుతుంది, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ప్రస్తుతం ప్రభుత్వం టిడ్కో ప్రాజెక్టుల్లో మౌలిక వసతులు పూర్తి చేసి ప్రజలకు ఇళ్లు అందించేందుకు కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో (పి ఎం ఏ వై )అర్బన్ 2.0 కింద 501 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు.
ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. పేదల గృహస్వప్నాలను సాకారం చేయడంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోంది, అని ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు.
జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గృహనిర్మాణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. త్వరలో (పి ఎం ఏ వై) రూరల్ కింద కూడా గృహనిర్మాణాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.
స్వంత స్థలం ఉన్న అర్హత కలిగిన వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్మాణ సామగ్రి (సిమెంట్, స్టీల్)ను తక్కువ ధరలకు, ఇసుకను ఉచితంగా అందిస్తోంది అని వివరించారు. కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు 52,000 ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 30,000 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన ఇళ్లు త్వరలో పూర్తి అవుతాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కల సాకారం కావడానికి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది, అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు.
తరువాత (పి ఎం ఏ వై ) కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు లావణ్య, కుమ్మరి లక్ష్మి, ఎం. కమలమ్మ, మమతా, బి. సంధ్యలకు శాంక్షన్ లెటర్లు అందజేశారు. బి. కృష్ణ వేణి, రేణుక ఇళ్లకు గృహప్రవేశాలు చేయించి లబ్ధిదారులతో ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు మురళి నాయుడు, మంజునాథ్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.సుబ్బయ్య, 35వ వార్డు నాయకులు రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆత్మీయ స్వాగతం




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాయలసీమ యూనివర్సిటీ నాలుగో స్నాతకోత్సవం, మాంటెస్సోరి పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారం ఓర్వకల్లు విమానాశ్రయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన విజయవంతంగా ముగింపు

**కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గవర్నర్‌కు వీడ్కోలు**




రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రెండు రోజుల కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతంగా పూర్తి చేశారు. పర్యటన ముగిసిన అనంతరం బుధవారం ఉదయం కర్నూలు ఎయిర్‌పోర్ట్ నుండి ఆయన తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గవర్నర్ కి సన్మానపూర్వకంగా వీడ్కోలు పలికారు. గవర్నర్ పర్యటనలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న పరిపాలనా, అభివృద్ధి చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గవర్నర్ బయలుదేరిన సందర్భంగా అధికారులు, సిబ్బంది, భద్రతా విభాగం క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారు

# వైద్యం వ్యాపారం కాదు ప్రజల హక్కు

**-వైసీపీ ఇంచార్జి కే రాజీవ్ రెడ్డి**



**ఎమ్మిగనూరు, నవంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరులో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రజా ర్యాలీ జరిగింది. వైసీపీ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వేలాది మంది 'వైద్యం వ్యాపారం కాదు –ప్రజల హక్కు' అంటూ నినదించారు. పీపీపీ విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో విద్యార్థులు, మహిళలు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# నియోజకవర్గ అభివృద్ధి పై అవగాహన సదస్సు




**ఎమ్మిగనూరు,, నవంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్):** బహుజన సమైఖ్య సమితి ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం స్థానిక వెలుగు కార్యాలయం నందు మంత్రాలయం నియోజకవర్గ సమస్యలు అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అన్నారు, ఈ ప్రాంతానికి ఎపి విభజన చట్టం హామీ ప్రకారం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి ఆర్డీఎస్, గుండ్రేవుల, బసుల దొడ్డి, పులికనుమా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు, మంత్రాలయంలో గురు రాఘవేంద్ర స్వామి భక్తుల నిమిత్తం, కర్నూలు జిల్లాలో ఉండబడే పారిశ్రామికవేత్తలు, ప్రజలు అవసరాల నిమిత్తం విమానాశ్రయం , కోసగీ లో జూనియర్ కళాశాలలు, ఇండోర్ స్టేడియం, కౌతాలం మండలంలో కేజీబీవీ పాఠశాలలు పెద్ద కడుబురు మండలంలో ఫ్లోరైడ్ సమస్య, అదేవిధంగా అన్ని మండలాల్లో నెలకొన్న ఇన్నర్ రోడ్లు, కరెంటు తీగలు, రైతు సమస్యల పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకొని మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు, మన తాలూకా అభివృద్ధికై నియోజకవర్గంలో ఉండబడే మనమందరం భాగస్వామ్యమై ప్రజా మేలుకొలుపులు ద్వారా ప్రభుత్వాలు దృష్టికి తీసుకొని వెళ్లి సాధించుకుందామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రాజశేఖర్ అన్ని గ్రామాల సిసిలు, మరియు విలేజ్ బుక్ కీపర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనా గుడికల్ విద్యార్థులు



**ఎమ్మిగనూరు, నవంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్):** మండలం లోని జెడ్పిహెచ్ఎస్ గుడికల్ స్కూల్ నుండి ఫుట్ బాల్, వాలీబాల్,హ్యాండ్ బాల్ కబడ్డీ మరియు హాకీ లో స్టేట్ కు సెలెక్ట్ కావడం జరిగింది. ఇందుకుగాను బి. నరసప్ప. హెచ్ ఎం , స్కూల్ ఉపాధ్యాయులు,మల్లికార్జున, ప్రసాద్,డోరతి, మేరీ, సరిత, రంగస్వామి గార్లు కార్యక్రమంలో పాల్గొని, క్రీడాకారుల గురించి, జాతీయ పోటీలో కూడ పాల్గొన్నాలని సందేశం ఇచ్చినారు. క్రీడాకారులను మరియు బజారప్ప, హనీఫ్, ఆనంద్ పి డి ఎస్ లను అభినందించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పుర విధుల్లలో శోభా యాత్ర



**ఎమ్మిగనూరు, నవంబర్, 12,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో వీవర్స్ కాలనీ మైదానంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ కాలచక్రం శ్రీశ్రీ శ్రీకృష్ణ జ్యోతి స్వరూపనందు స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్న ఎమ్మిగనూరు పట్టణంలో ముఖ్య వీధుల్లో శ్రీరామచంద్రమూర్తి విగ్రహాలతో స్వామీజీ శోభాయాత్ర నిర్వహించారు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో ఎమ్మిగనూరు పట్టణం దద్దరిల్లిపోయింది.



# గుత్తి కోటను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**గుత్తి నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుత్తి కోటను జిల్లా కలెక్టర్ ఆనంద్ బుధవారం పరిశీలించారు.ముందుగా గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయ భాస్కర్ మరియు సభ్యులు, పురావస్తు శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తహసిల్దార్ పుణ్యవతి ఆయనకు స్వాగతం పలికారు. కోటలోని మన్రో సమాధిని సందర్శించారు.అనంతరం, కోట వరకు రోడ్డు నిర్మాణం కోసం పురావస్తు, రెవెన్యూ అధికారులతో కలిసి త్వరలో మ్యాప్‌ను సిద్ధం చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. త్వరలో గుత్తి కోటను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందు గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, మరియు సభ్యులు వారికి శాలువా కప్పి సత్కరించి,పిరంఘి నమూనాను బహుకరించారు.

# అటల్ ల్యాబ్ వల్ల మంచి భవిష్యత్తు







**గుత్తి నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీలోని ఏపీ మోడల్ స్కూల్ నందు గుత్తి సమగ్ర శిక్ష ఏపీసి టి సుజాత, ఏ ఎం ఓ నారాయణస్వామి , వేణుగోపాల్ ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించడం జరిగినది . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశిష్ట కుమారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో ఏపీసి సుజాత మాట్లాడుతూ అటల్ ల్యాబ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అని పాఠశాలకు నిధులు విడుదల ఆయన వాటి వివరాలు క్లుప్తంగా వివరించడం జరిగినది. గతంలో అటల్ ల్యాబ్ ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రాజెక్టు చేసేవాళ్ళు అని ప్రస్తుతం మన ఏపీ మోడల్ స్కూల్ కి గుర్తింపు రావడం స్కూల్లోనే అటల్ ల్యాబ్ ద్వారా స్కూల్ లెవెల్ ప్రాజెక్ట్ సొంతంగా నేర్చుకోవచ్చు అని ఈ ప్రోగ్రాం ని సమగ్ర శిక్ష డెవలప్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# గుట్టపాడు ఎస్సీ కాలనీలో మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించండి

**సైడు కాలువల నిర్మాణం చేపట్టి మురుగునీళ్లు రోడ్లపై పారకుండా చర్యలుచ చేపట్టండి**





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు రామకృష్ణ స్థానికులతో కలిసి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గుట్టపాడు ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని పొలాల వెంట వాగుల వెంట పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్కడ విష సర్పాల బారిన పడే ప్రమాదాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారని ఇప్పటికి రెండు మూడు సంవత్సరాలు అవుతున్నా మరుగుదొడ్ల సమస్య పరిష్కారం కాకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు గ్రామంలో ఏ వీధిలోకి పోయిన సైడు కాలువలు లేక రోడ్లపైనే మురికినీరు ప్రవహిస్తుందని ప్రధాన రహదారి అయిన సచివాలయం ముందు కూడా వర్షం పడితే అస్తవ్యస్తంగా తయారై ప్రజలు నడవలేని స్థితికి చేరిందని అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మరియు మండల ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే గ్రామాన్ని పర్యటించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుజన సుంకులమ్మ దానమ్మ పుల్లమ్మ జయమ్మ వెంకటమ్మ స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లా వైసిపి మాజీ సెక్రెటరీ మున్నా కొత్తపేట





**కర్నూలు ప్రతినిధి,**
**నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,కర్నూల్ లో ముస్లిం మైనార్టీస్ లో క్రిస్టియన్స్లో మంచి పట్టు ఉన్న ముస్లిం నాయకుడు కొత్తపేట మున్న బుధవారం వైఎస్ఆర్ పార్టీకి చాలా దూరం గా ఉంటున్నారు, ఎందుకంటే గతంలో కర్నూల్ నుండి వైసిపి ఎమ్మెల్యే గాఇంతియాజ్ భాషా పోటీ చేసినప్పుడు ఒక నాయకుడు కొత్తపేట మున్న పార్టీలో కర్నూల్ సిటీలో తిరిగితే నేను తిరగను నేను తిరిగితే మున్నా తిరగకూడదు అని చాల అభ్యంతరాలు పెట్టినారు,అయితే కొత్తపేట మున్నా దానికి నిశ్శబ్దం పాటించి ఇంతియాజ్ గెలుపు కోసం కష్టపడ్డారు ,తన ఏరియాల్లో మెజార్టీ చూపించారు అయితే దానికి సంతోషపడిన ఇంతియాజ్ వాళ్ల కష్టాన్ని ఒప్పుకొని వాళ్లకు జిల్లా సెక్రెటరీగా వైయస్సార్ పార్టీ నుండి పోస్ట్ ఇప్పించారు, అదేవిధంగా రాజధారా?న్ కి సిటీ ప్రెసిడెంట్ ఇప్పించారు అయితే అదే నాయకుడు వీళ్ళకు జనబలం ధన బలం బాగా ఉండటంవల్ల వీళ్ళు ఎదుగుతారు అని ఒక అభిప్రాయంతో వాళ్ల పోస్టులను తీపించేసినారు ఇది ఎక్కడ న్యాయం అని రాజధాని మరియు కొత్తపేట మున్నా వైసిపి పార్టీకి దూరంగా ఉంటున్నారు అతి త్వరలో వాళ్ల వర్గానికి చెందిన వాళ్ళ నాయకుల్ని మాట్లాడుకుని ఏ పార్టీలో ఉండాలో నిర్ణయించుకుంటారు అని తన మిత్రుల ద్వారా వాళ్ళిద్దరూ తెలిపారు

# గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కి కర్నూలులో ఘన స్వాగతం









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ రోజు కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు విచ్చేశారు. ఆయనకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.
విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 11 గంటలకు కర్నూలు చేరుకున్న గవర్నర్ గారిని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.



సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు ఆత్మీయంగా స్వాగతం పలికారు.
ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో గవర్నర్ కి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, సాంప్రదాయ పద్ధతిలో ఆతిథ్యం ఇచ్చారు.
అనంతరం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాయలసీమ యూనివర్సిటీ పర్యటనకు బయలుదేరారు.
జిల్లా అధికారులు గవర్నర్ పర్యటన సజావుగా సాగేందుకు సమగ్ర ఏర్పాట్లు చేశారు. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో భద్రతా బందోబస్తు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు




# విజయానికి విద్య కీలకం

**మాంటిస్సోరి విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12)ః**
విజయానికి విద్యనే పునాది అని, విజయం అనేది కేవలం వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడాలన్నదే అసలైన అర్థమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు.బుధవారం నగరంలోని ఏ.క్యాంప్‌లో మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్‌లో జరిగిన మాంటిస్సోరి విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, మాంటిస్సోరి సంస్థల వ్యవస్థాపకురాలు స్వర్గీయ కళ్యాణమ్మ విద్యారంగ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడంలో మాంటిస్సోరి విద్యాసంస్థలు ముందంజలో ఉన్నాయని అన్నారు.
దేశంలోని అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, వైద్యులు, న్యాయవాదులు, పైలట్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు మాంటిస్సోరి విద్యాసంస్థల విద్యార్థులుగా ఉండటం గర్వకారణమని తెలిపారు.విద్య ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందించి అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. విద్య పేదరికాన్ని తగ్గించి, సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని అన్నారు.
బాలికలు చదువుకున్నప్పుడు వారి కుటుంబాలతో పాటు సమాజానికీ మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమం ద్వారా బాలికల విద్య, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.విద్య సమాజాన్ని సృజనాత్మకంగా, ఆరోగ్యకరంగా, అభివృద్ధి దిశగా నడిపించే శక్తివంతమైన సాధనమని గవర్నర్ తెలిపారు. క్రమశిక్షణ, సమయ నిర్వహణ వంటి నైపుణ్యాలను విద్యార్థులు చిన్నప్పటి నుండే అలవర్చుకోవాలని, పాఠశాలలు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, 50 సంవత్సరాల క్రితమే కీర్తిశేషులు కళ్యాణమ్మ కర్నూలులో మాంటిస్సోరి విద్యకు పునాది వేశారని, నేడు వేలాది విద్యార్థులు ఈ సంస్థల ద్వారా చదువుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు.
మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాంటిస్సోరి విద్యాసంస్థలు చేస్తున్న విద్యా సేవలను ప్రశంసించారు





## కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ





**పాణ్యం /ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**
వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ చేపట్టిన 'ప్రజా ఉద్యమం'లో భాగంగా కాటసాని ఇంటి దగ్గర నుంచి కల్లూరు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన పాణ్యం మాజీ శాసనసభ్యులు మరియు నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో 1923 నుంచి 2019లో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. 2019 నాటికి చంద్రబాబు మూడుసార్లు 14 ఏళ్లు సీఎంగా పాలించారు. ఆయన హయాంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా కట్టలేదు. కనీసం కొత్తగా ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా చేయలేదు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ప్రజలకు చేరువలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడంతోపాటు మన విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఒక్కో కాలేజీకి కనీసం 50 ఎకరాల స్థలం ఉండేలా భూమిని కేటాయించారు. ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లకుపైగా కేటాయించి అన్ని రకాల సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. కోవిడ్ రెండేళ్లపాటు రాష్ట్రాన్ని పీడించినా, ఎన్ని ఇబ్బందులున్నా ఎక్కడా వెనక్కి తగ్గకుండా మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలనే ధృఢ సంకల్పంతో అడుగులు ముందుకు వేశారు. విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను 2023%-%24లోనే ప్రారంభించి తరగతులు కూడా మొదలుపెట్టారు. ఎన్నికల నాటికి పాడేరు, పులివెందుల కాలేజీలు కూడా సిద్ధమయ్యాయి. ఎన్నికల తర్వాత పాడేరులో అడ్మిషన్లు ముగిసి తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. గత ఏడాది అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కొత్త మెడికల్ కాలేజీలను తన అనుయాయులకు కట్టబెట్టాలని నిర్ణయించారు. పులివెందుల మెడికల్ కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభించడానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గతేడాది అనుమతులు ఇచ్చింది. కానీ.. ఆ సీట్లు మాకు వద్దంటూ ఎన్ఎంసీకి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. సీఎం చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి అవసరమైన నిధులను అప్పట్లోనే వైయస్ఆర్సీపీ ప్రభుత్వం సమీకరించింది. ఆ నిధులను సద్వినియోగం చేసుకుని.. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం చంద్రబాబు సర్కారు చర్యలు చేపట్టి ఉంటే.. 2024%-%25 విద్యా సంవత్సరంలో ఆదోని, మదనపల్లి, మార్కాపురం మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చేవి. ఈ విద్యా సంవత్సరం అంటే 2025%-%26లో అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పార్వతీపురం, పాలకొల్లు, పెనుకొండ కూడా ప్రారంభం అయ్యేవి.చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 17 నెలల్లోనే రూ.2.36 లక్షల కోట్లు అప్పులు చేసింది. మిగిలిన కొత్త మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు వ్యయం చేస్తే చాలు! ఆ రూ.5 వేల కోట్లను సైతం నాబార్డు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రూపాల్లో సమీకరించేందుకు అప్పట్లోనే వైయస్ఆర్సీపీప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ నిధులతో మిగిలిన ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను పూర్తి చేయవచ్చు. అయితే కొత్త మెడికల్ కాలేజీలను పప్పు బెల్లాలకు బినామీలు, అస్మదీయులకు కట్టబెట్టేందుకు చంద్రబాబు సర్కారు పీపీపీ కుట్ర పన్నింది. రూ.లక్ష కోట్ల విలువైన సంపద లాంటి కొత్త మెడికల్ కాలేజీలను బినామీలకు కట్టబెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవడంపై వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ సమరభేరి మోగించారు. ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నియోజకవర్గంలో ఊరూరా రచ్చబండ నిర్వహించి కోటి మంది ప్రజలతో సంతకాలు సేకరించాలని, వాటిని గవర్నర్‌కు అందజేద్దామని పిలుపునిచ్చారు. నేడు కోటి సంతకాల సేకరణ మహోద్యమంగా మారింది. వైఎస్ జగన్ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలో నేడు జరిగిన నిరసన ర్యాలీలో విద్యార్థులు, తల్లితండ్రులు, మేధావులు, ప్రజాసంఘాలతో కలిసి కదంతొక్కి, గళం విప్పడం జరిగింది అని అన్నారు

రిపబ్లిక్
గురువారం13 నవంబర్ 2025

# క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా

## -పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు మరియు బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మం నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాల యంలో బహుళ ఉత్సాహంతో నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, పార్టీ పదవి పొందడం గౌరవప్రదమైన విషయం అని పేర్కొన్నారు. "పార్టీలో చిన్నదా, పెద్దదా అనే తేడా లేకుండా కష్టపడిపనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పదు," అని ఆమె స్పష్టం చేశారు. ఆమె మాట్లాడుతూ, మనబోతుల శ్రీరామ్ పార్టీ పట్ల విశ్వాసం, నిబద్ధతతో పనిచేసి రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక కావడం గర్వ కారణమని అభినందించారు. "కోట్లల్లో మనకూ ఒక పదవి రావడం గౌరవప్రదమైన విషయం. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలి," అని పిలుపునిచ్చారు. సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతౌ ల్యంగా ముందుకు తీసుకెళ్తోం దని తెలిపారు. ప్రజల వద్దకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు."బూత్ కన్వీనర్లు, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పార్టీకి వెన్నెము కలు. వీరు సమర్థవంతంగా పని చేస్తే పార్టీ మరింత బలపడుతుం ది, ప్రజా విశ్వాసం పెరుగు తుంది," అని ఎమ్మెల్యేఅన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొచ్చుల సుబ్రహ్మణ్యం బోసు, లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మండల పట్టణ తెదేపా నేతలు, గ్రామ వార్డు నాయకులు, కూటమి నేతలు, మహిళా కార్యకర్తలు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా నియమితు లైన బాధ్యులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# అండర్-14 రాష్ట్ర సెలక్షన్‌కు ఎంపికైన మంద మహికి ఘన సత్కారం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం అండర్-14 రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టులో ఎంపికైన లింగాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంద మహిను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మహికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం. మహి వంటి యువ క్రీడాకారులు భవిష్యత్తు లో రాష్ట్రానికి పేరు తెచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు జి. సరిత, వి.శ్రీనివాసరావు, ఎన్. శ్రీహరి, ఎస్ఎంసి చైర్మన్ షేక్ నాగుల్ మేరా తదితరులు పాల్గొన్నారు. వారు మహికి అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కనిగిరి ఎమ్ఎస్ఎంఈ పార్క్‌లో బల్క్ డ్రగ్ యూనిట్లకు ప్రత్యేక భూమి కేటాయింపుకు సీఎం సానుకూలం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**
**నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రకాశం జిల్లా కనిగిరిలో ప్రారంభ మైన ఎమ్ఎస్ఎంఈ పార్క్‌లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రత్యేక భూమి కేటాయించమని బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బి డి ఎమ్ ఏ ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ విజ్ఞప్తిని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, బి డి ఎమ్ ఏ ఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ ద్వారా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూల స్పందనతో ఈ ప్రతిపాదనను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలని, సంబంధిత అధికారులతో చర్చించి బి డి ఎమ్ ఏ ఐ ఎగ్జిక్యూటివ్ బాడీని సమావేశం చేసేందుకు ఆదేశించారు. డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పరిశ్రమల అభివృద్ధికి చూపుతున్న శ్రద్ధ అభినందనీయం అని, 500 నుండి 1000 ఎకరాల భూమిని బల్క్ డ్రగ్ యూనిట్లకు కేటాయించి రహదారులు, విద్యుత్, నీటి వనరులు వంటి మౌలిక వసతులు కల్పించ వలసిన అవసరం ఉందని తెలిపారు. గతంలో విశాఖ పట్నంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేసిన సమయంలో సీఎం చూపిన విజన్ దేశ వ్యాప్తంగా కొత్త పార్కుల ఏర్పాటుకు మార్గదర్శకంగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా, సీఎం చంద్రబాబు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మరియు ఇతర అధికారు లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా నిరసన






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా భారీ పాదయాత్ర మరియు ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, %మీాజ% డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య సమన్వ యకర్తలుగా పాల్గొని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.పోటు వైపున గాంధీ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తంచేశారు. పార్టీ నేతలు ప్రస్తుత ప్రభుత్వ ప్రభుత్వ వైద్య విద్యా ప్రైవేటీ కరణతో పేద విద్యార్థులవల్ల ఉద్దేశ్యం నష్టం, కూటమి ప్రభుత్వం మనుషులే సంపద సృష్టించుకోవడం కోసం మాత్రమే ముందడుగు వేస్తోంది, వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న సమయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అభివృద్ధి చెందాయని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగబోతుందని స్పష్టమైనది గా తెలిపారు. రాష్ట్రంలో సర్వాంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం లోపాలని, ప్రజల సమర్ధనతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ నిరసన కార్యక్రమంలో బహుళంగా పాల్గొన్నారు.

# చందర్లపాడు గ్రామ పార్టీ, బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకారం ఘనంగా





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలంలో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగం చేశారు. ఆమె మాట్లాడుతూ, "రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక లోటును అధిగమిస్తూసంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తున్నారు. మా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చూడడం మనందరి బాధ్యత" అన్నారు.క్రమశిక్షణతో, సమన్వయంతో పార్టీ శ్రేణులు పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.క్రమశిక్షణతో జరిగిన ఈ కార్యక్రమంలో కోట వీరబాబు, పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 24వ వార్డును పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

### నీటి సమస్యలపై చర్యలుు లైటింగ్, డ్రైనేజ్ పనులకు ఆదేశాలు




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 12: (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని 24వ వార్డులో బుధవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పర్యటించారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర కూడా పాల్గొన్నారు. వార్డు పరిధిలోని నీటి సరఫరా, డ్రైనేజ్, వీధి లైటింగ్ మరియు పరిశుభ్రత అంశాలను వారు సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈ వేసవిలో పట్టణంలోని ఏ ఇంటికీ నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. అవసరమైతే అదనపు నిధులు సమకూర్చి నీటి సరఫరా సమస్యలను పూర్తిగా పరిష్క రిస్తాము," అని తెలిపారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఆయన, అవసరమైనప్రాంతాల్లో లైట్లు, డ్రైనేజ్ పనులను తక్షణమే మంజూరు చేయాలని, అలాగే 'స్వచ్ఛ జగ్గయ్యపేట' లక్ష్యాన్ని సాధించేందుకు సానిటేషన్ పనులనుబలోపేతం చేయాలని సూచించారు.అవసరమైతే మున్సిపల్ మంత్రితో మాట్లాడి అదనపు పైప్‌లైన్ నిధులు సమకూర్చేం దుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమార్ రాజా, వార్డ్ కౌన్సిలర్ సదుపాటి రాజు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వార్డ్ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు పారదర్శకంగా, నిర్దిష్ట గడువులోనే పరిష్కారం

### - జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టీకరణ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ బుధవారం ఆర్డీవోలు, తహసీల్దార్లకు మార్గదర్శకాలు జారీ చేశారు.పట్టాదారు పాస్ పుస్తకం, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం 30 రోజుల్లో పూర్తి చేయాలి. గ్రామ సచివాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రతి దశలో ఫ్లోచార్ట్స్ ద్వారా సమయ కేటాయింపు వివరించాలి.దరఖాస్తుదారులకు పూర్తి సమాచారం ఇవ్వాలి, సమస్య పరిష్కారం వరకు సేవలందించాలి.గ్రామ, మండల స్థాయిల్లో ప్రక్రియల సమాచారాన్ని ప్రదర్శించి, ఆన్‌లైన్ సేవలపై అవగాహన పెంచాలి.క్షేత్రస్థాయిలో తనిఖీలు జరుగుతాయని, నిర్లక్ష్యం కనుక్కునితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఫిర్యాదు కోసం ఫోన్లు: 91549 70454 / 0866-2953344జాయింట్ కలెక్టర్ఎస్.ఇలక్కియ ప్రకారం, ప్రజల సమస్యలు పారదర్శకంగా, సమయపూర్వ కంగా పరిష్కరించడం ముఖ్యమని, విధులలో ఆలస్యం కాదని అన్నారు.

# టిడిపిమండల కన్వీనర్ ని కలిసిన మధు గౌడ్



**ఓర్వకల్ ప్రతినిధి,**
**నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,ఓర్వకల్ మండలం టిడిపి నూతన కన్వీనర్ బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి నీ శకునాల గ్రామం మధు గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది నాగిరెడ్డి మరెన్నో పదవులు పొందాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మధు గౌడ్

# పేదల సొంత యింటి కలలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి మండలం %ౘ% గ్రామంలో బుధవారం జరిగిన %PM-JAN-MAN% గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ: "పేదలకు సొంత ఇల్లు ఉండా లన్నది స్వర్గీయ నందమూరి తారక రామారావు మహాశయం. ఆ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోంది," అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ చొరవతో కేవలం 17 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహాలను పేదలకు మంజూరు చేయడం చారిత్రా త్మక ఘనతగా పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాలు జరుగుతున్నాయని తెలియ జేస్తూ, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (?1.50 లక్షలు), కేంద్ర ప్రభుత్వం 60 శాతం (?2.50 లక్షలు) వాటా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. బిల్లుల చెల్లింపులో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రభుత్వ పాలనలో పేదల ఇల్లు విషయం లో ఇసుక కొరత సృష్టించి పేదలను ఇబ్బందులకు గురి చేసిన గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, 2014%-%19లో మంజూరైన ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులకు రూ.920 కోట్లు చెల్లించకుండా నిలిపివేయడం పేదల పట్ల ద్రోహమని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేదలకు సౌకర్య వంతమైన గృహాలు అందించి, వారికీ ఆర్థిక భద్రత కల్పించే దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. నూతన గృహ ప్రవేశాలు చేసిన లబ్ధిదారులను ఆశీర్వదిస్తూ, "మీ కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించండి" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్లు, దేవుని చిత్రపటాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: %=ఙా% బాలకృష్ణ, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, హౌసింగ్ పీడీ, స్థానిక తాసిల్దార్, అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

**తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ అవసరం క్లోరినేషన్ చేసిన తాగునీటినే సరఫరా చేయాలి రక్షిత తాగునీటి పథకాల పనులను సత్వరం పూర్తి చేయండి**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 12:(రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో తాగునీటి పథకాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, రక్షిత తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సూచించారు. క్లోరినేషన్ చేసిన తాగునీటినే ప్రజలకు సరఫరా చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఆయన ఛాంబర్ లో గ్రామీణ నీటి సరఫరా పథకాల పురోగతిపై ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, మెడికల్ అండ్ హెల్త్, భూగర్భ జల తదితర శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల తాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా సమయానికి నీటి సరఫరా జరుగుతున్నదీ లేదీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. జిల్లాలో జల జీవన్ మిషన్ పథకంలో మొత్తం 584 పనులు చేపట్టగా, అందులో 262 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపిన గుత్తేదారులు, అధికారులు పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ఓ %ౘ% ఎం (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) పనులు ఎప్పటికప్పుడు పూర్తిచేయా లని, బిల్లుల చెల్లింపులు, మరమ్మతులు, పైపులైన్ల లీకేజీల పరిష్కారం, పంపు హౌస్ మరియు మోటార్ల సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ పనులను సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్, ఉపాధి హామీ, సిఎస్ఆర్ ఫండ్స్, పార్లమెంట్ సభ్యులు మరియు శాసన సభ్యుల నిధుల ద్వారా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్. విద్యాసాగర్, ఐసిడిసి పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారిణి డిఎంఎఫ్ విజయకుమారి, డీఈ వి. రవికుమార్, ఏఈ దయానంద్, కాంట్రాక్టర్ వి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ మహోన్నతుడు

**-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**






**ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నవంబర్ 12: (రిపబ్లిక్ న్యూస్)** సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ మహానేత అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీకి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభం చేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం) లో భాగంగా జరిగింది. ర్యాలీ లక్కి రెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం నుండి కె.యల్.రావు విగ్రహం వరకు ఘనంగా సాగింది. ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభిం చారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశం లో పలువురు ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను భారత దేశం "ఐరన్ మ్యాన్"గా స్మరిస్తుందని, స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాక, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 562 దేశీయ సంస్థానాలను భారత రాజ్యాంగంలో విలీనం చేయడం లో సర్దార్ పటేల్ చూపిన ధైర్యం, తెలివితేటలు, చర్చా పటిమ భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ పటేల్ కేవలం నాయకుడే కాదు, దేశ ఐక్యతకు ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్యనిబద్ధత, దృఢసంకల్పం భారత యువతకు స్ఫూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, డా.లక్కి రెడ్డి హనిమ రెడ్డి (ఎల్బిఆర్‌సి ట్రస్ట్ బోర్డ్ మెంబర్), జిల్లా యువజన సంక్షేమ శాఖ మేనేజర్ డి.సుబ్బారావు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.శివ హరి ప్రసాద్, భారతీయ జనతా పార్టీ నాయకులు కొల్లి రాజేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.

# వైద్య, విద్య ప్రయివేటీకరణతో4500 సీట్లు నష్టం

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి -క్యూబా దేశాన్ని చూసి నేర్చుకోవాలి**







**రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 12 పుంగనూరు :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, వాటిని చంద్రబాబు ప్రభుత్వం ప్రయిటీకరణ చేయడంపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని , లేకపోతే పేద విద్యార్థులు 4500 సీట్లు నష్టపోతారని , చిన్న దేశమైన క్యూబాలో వైద్య, విద్యను అధిక ప్రాధాన్యత ఇస్తుంటే మన ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి, లక్షల కోట్ల ఆస్తినష్టాన్ని రాష్ట్రానికి అందిస్తోందని మాజీ మంత్రి , పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా పుంగనూరులో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ స్థాయి నాయకులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి , డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకేసారి 17 వైద్య కళాశాలలను ప్రారంభించి, వాటి నిర్మాణం చేపట్టిన ఘనత వైఎస్.జగన్‌కు దక్కుతుందని అన్నారు. వీటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని పూర్తి వినియోగంలోకి వస్తాని అన్నారు. వీటి పనులు పూర్తి చేయకుండా చంద్రబాబు ప్రైవేటీకరణకు చర్యలు తీసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా పేద విద్యార్థులు సుమారు 2,150 సీట్లు ప్రస్తుతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందుల మెడికల్ కళాశాలలో అడ్మీషన్లకు సిద్ధంగ్నా న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్‌కు లేఖరాసి , అడ్మీషన్లు జరగకుండ అడ్డుకున్నారని ఆరోపించారు. వైద్యకళాశాలలు ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య, విద్యకు దూరమౌతుందని అన్నారు. ధనవంతులు విదేశాల్లో ఉన్నవారు , పొరుగు రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ వైద్య కళాశాలలో సీట్లు కొనుగోలు చేసా చదువుకుంటారని అన్నారు. విద్య పూరైన తర్వాత వారి స్వస్థలాలకు లేదా విదేశాలకు వెళ్లిపోతారని , దీని వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమి లేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య, విద్య ఉండాలని వైఎస్.జగన్ కష్టపడి కళాశాలలను చేపడితే ఇప్పుడు వాటిని చంద్రబాబు ప్రైవేటీకరణతో నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు, మాజి ఎంపి రెడ్డెప్ప, టీటీడీ మాజీ బోర్డు మెంబరు పోకల అశోక్‌కుమార్, వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శులు అనీషారెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, కొండవీటి నాగభూషణం,వైస్సార్సీపీ మండలం అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి వైఎస్ బోయకొండ మాజీ చైర్మన్ లు మిద్దింటి శంకర్ నారాయణ, నాగరాజు రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, నియోజకవర్గంలోని సర్పంచులు నియోజకవర్గంలోని మాజీ చైర్మన్లు, మరియు సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించేందుకే విశిష్ట గుర్తింపు సంఖ్య



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్

**బండి ఆత్మకూరు,నవంబర్ 12,( రిపబ్లిక్ న్యూస్):-** రైతన్నలకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి మరింత పారదర్శకంగా పథకాలు అందించేందుకే ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి, ఏఎస్ఓ అరుణ, వ్యవసాయ శాఖ సంయుక్త నిర్వహణలో వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు. మండలంలో 8150 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ అయినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రైతు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా 11 అంకెలతో కూడిన రైతు గుర్తింపు సంఖ్య మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. ఈ గుర్తింపు సంఖ్య ద్వారా రైతులకు అందిస్తున్న ప్రభుత్వ సేవలను మరింత సులభతరం అవుతాయన్నారు. రైతు భూ వివరాలను రైతు రిజిస్టర్ పోర్టల్లో నమోదు చేసిన తర్వాత గుర్తింపు సంఖ్య కేటాయించి ఈ సంఖ్య ఆధారంగానే వ్యవసాయ సంబంధిత ఫలాలు అందించేందుకు సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా పంటల భీమా ప్రయోజనాలు రాయితీల విత్తనాలు, పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పంటల రుణాలపై వడ్డీ రాయితీ రాయితీలపై ఇంద్ర పరికరాలు సూక్ష్మ పోషకాలు పెట్టుబడి సాయం పంట రుణాలు లాంటి సంక్షేమ పథకాలు రైతు విశిష్ట గుర్తింపు ఆధారంగానే అమలు అవుతాయన్నారు. అలాగే ఈ పంట నమోదు, నీటిపారుదల తెగుళ్ల నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి సేవలు కూడా పొందవచ్చునన్నారు. వీఆర్వోల లాగిన్ లో వచ్చిన రికార్డులను పరిశీలించి త్వరగా ఆమోదించాలని ఆయన విఆర్ఓ లను కోరారు. ఈ సమావేశంలో వీఆర్వోలు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య, సునంద తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన

**పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్**





**గుత్తి నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం కరిడికొండ గ్రామం నందు ఎంపీ నిధులతో దాదాపుగా 10లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం. ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమం లో మాజీ సింగల్ వీడు ప్రెసిడెంట్ సూర్యనారాయణ ప్రభాకర్ నాయుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి సుధాకర్ నాయుడు మాజీ పట్టణ కన్వీనర్ నరేంద్ర చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్ ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి ధర్మాపురం డీలర్ సురేంద్ర చౌదరి జంగాల సుంకన్న గుత్తి మండల మరియు పట్టణ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## రూ. 20 లక్షలతో తాగునీటి పైప్ లైన్ పనులు ప్రారంభం

**- ఎంపీ అంబికా, ఎమ్మెల్యే గుమ్మనూరు**



**అనంతపురం గుత్తి, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** గుత్తి పట్టణంలో బుధవారం మంచినీటి పైప్ లైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ బుధవారం గుత్తి పట్టణం అనంతపురం రోడ్డులోని దిల్కా సీన పెట్రోల్ బంక్ పక్కన పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపి నిధులు దాదాపుగా రూ. 20 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా పైప్లైన్ పనులను ప్రారంభించామన్నారు. గతంలో 2014లో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుత్తి పట్టణానికి 170 కోట్లతో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరైనా తరువాత ఆగిపోయాయని, 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈరోజు మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డాక్టర్ హేమ బిందు, డిఎల్డిఓ విజయలక్ష్మి, డిఈ, ఏఈ, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ డిమాండ్







**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారంపత్తి పంటను క్వింటా 12 వేల రూపాయలతో కొనుగోలు చేయాలి ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జగన్నాథం డిమాండ్ చేశారు బుధవారం నాడు ఉదయం 10 గంటలకు జెండా రాజేశ్వరరావు భవన్ దగ్గర ఆటో ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జగన్నాథం జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఈ జగన్నాథం భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూల్ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 7 వేల హెక్టార్లలో పత్తి పంట సాగు జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 4,48,219 హెక్టార్లలో సాగయినట్లు ప్రభుత్వ అధికారిక లెక్కలే తెలుపుతున్నవి. పత్తి పండించిన రైతులు మోంతా తుఫాను వల్ల దిగుబడి తగ్గిపోయి తేమ శాతం 18 శాతం గా ఉంటున్నది. ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అన్నప్పటికీ ఇంతవరకు ఆ దిశగా చర్యలు లేకపోవడం దురదృష్టం అన్నారు పత్తి రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలంటే తక్షణం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింట 12 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని అప్పుడే రైతులకు గిట్టుబాటు అవుతుందని డిమాండ్ చేశారు పత్తి రైతుల సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పత్తి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 18 19 తారీకు ల యందు ఆదోనిలో రాష్ట్రస్థాయి సమ్మేళనాలు జరుగుతున్నవి పత్తి రైతుల సమస్యలను భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు సమావేశంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ బీసన్న కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు బి రాముడు కృష్ణ నాయక్ పెద్ద టేకురు పుల్లన్న దొడ్డిపాడు భాష, బందిమడుగుల మల్లికార్జున,మొదలగు వారు పాల్గొన్నారు ,

# విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి**

**ఫీజు రీయింబర్స్మెంట్ రూ.6400 కోట్లు విడుదల చేయాలి**

**హామీలు అమలు చేయకపోతే ఆందోళన నిర్వహిస్తాం**

**వేలాదిమంది విద్యార్థులతో బస్సుజాత ముగింపు సభ**

**మాజీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**



**అనంతపురం ఎడ్యుకేషన్, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి అనంతపురం వరకు 23 రోజులపాటు బస్సుజాత నిర్వహించి బుధవారం నగరంలో కె ఎస్ ఆర్ కళాశాల ముందు వేలాదిమంది విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అధ్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, జాతీయ కార్యదర్శి శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు బందెల, నాసర్ .జి పాల్గొన్నారు.

**విద్యను ప్రైవేట్ కార్పొరేట్ యజమానులకు అప్పజెప్తోంది**

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అనేక హామీలు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించి అవి అమలు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్ష లాగా విద్యను ప్రైవేట్ కార్పొరేట్ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్తోందని మండిపడ్డారు. మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యప్రగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షల చేస్తుందని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ. 6400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక ఈ రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక జొమాటో, స్విగ్గి, రాపిడో లాంటి పనులు చేసుకుంటూ విద్యార్థులు నిరుద్యోగులుగా తయారయ్యారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ల విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా పట్టకుండా... హాస్టల్ విద్యార్థుల కంటే జైలు ఖైదీలకే మౌలిక వసతులు, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని పేద మధ్యతరగతి హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు రోజుకు 53 రూపాయల బడ్జెట్ కేటాయిస్తూ జైల్లో ఉంటున్న ఖైదీలకు రోజుకు 150 రూపాయలకు పైగా బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలో నియోజకవర్గంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకపోతే



రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. పది రోజుల్లోపు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చలపతి మస్తాన్ ఫణీంద్ర నాగభూషణం సాయి సాబీర్ రవికుమార్ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నారాయణస్వామి మల్లికార్జున రాజారెడ్డి నాయకులు హనుమంతు ఆంజనేయులు వెంకట నాయక్ నరసింహ మంజునాథ్ చందు ఉమా మహేష్ మౌలిక హారిక రాధా జ్యోతి నాని సాయి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి భద్రత కల్పించండి : సాకే హరి



**అనంతపురం వైద్యం, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** పేద ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికిభద్రత కల్పించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ సుబ్రహ్మణ్యముకు ఆస్పత్రి సమస్యలు పరిష్కరించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..పెద్దాసుపత్రి లో విద్యుత్ వైర్లు కత్తిరింపుతో అర్ధరాత్రి ఏఎంసీలోని రోగులు పడిన తీరు బాధాకరమన్నారు.విద్యుత్ వైర్లు కత్తిరించిన వ్యక్తిని గుర్తించి అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గతంలో ఏకంగా ఆక్సిజన్ పైపు కట్ చేశారంటే నిఘా వైఫల్యం పూర్తిగా ఉందన్నట్లు తెలుస్తోందన్నారు.రోగులు,బంధువుల వస్తువులు చోరీకి గురవుతున్నాయని అలాగే వాహనాల దొంగతనాలు పెట్రేగిపోతున్నాయన్నారు.వేలాది మంది పేద ప్రజలు ఆసుపత్రికి అనారోగ్య బారిన పడి వస్తుంటే డాక్టర్లు మాత్రం ప్రైవేటు ఆసుపత్రిలోఎక్కువ సమయం వైద్య సేవలు అందించడం అన్యాయమన్నారు.కొంతమంది డాక్టర్లు తమ ప్రైవేట్ హాస్పిటలకు రెఫర్ చేసుకోనిలక్షల రూపాయలు గుంజుతుండడం జరుగుతోందన్నారు.అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే శానిటేషన్ వర్కర్స్ ను తొలగిస్తామన్న నిబంధన సరైనది కాదని ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరిగిన చూస్తూ ఊరుకునేది లేదని తెలియజేశారు.కార్యక్రమంలో ఐఎఫ్టియూ నగర అధ్యక్షుడు దావీదు,జేఏసీ నాయకులు రామకృష్ణ,అజయ్,నారాయణస్వామి,కదరయ్యలు పాల్గొన్నారు.

## అదనంగా 15 పీజీ సీట్లు మంజూరు చేసిన ఎన్ఎంసి

**హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ,సిబ్బంది**



**అనంతపురం వైద్యం, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇదివరకు మొత్తం 121 పీజీ సీట్లు ఉండగా... ఇప్పుడు కొత్త సీట్ల రాకతో వాటి సంఖ్య 136కు చేరుకుంది. పీడియాట్రిక్స్ కు 4, గైనిక్ కు 4, అనస్తీసియా కు 4 అదనపు సీట్లు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి నూతనంగా 3 సీట్లను జాతీయ మెడికల్ కమిషన్ మంజూరు చేసింది. కొత్త సీట్ల రాకతో ప్రస్తుతం పీడియాట్రిక్స్ కు 8, గైనిక్ కు 16, అనస్తీసియా కు 10 సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా గైనిక్ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శంషాద్ బేగం, పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ సౌరి, ఎన్ఎంసి కమిటీ సభ్యు లైన డాక్టర్ ప్రవీణ్ దిన్, ప్రవీణ, పద్మ శ్రావణి, తదితరులు ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, సూపర్డెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియాలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ సుచిత్ర, డాక్టర్ పాత్రుడు,డాక్టర్ భాస్కర్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రేణుక, డాక్టర్ నిస్సార్ బేగం మరియు డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మరియు ఎంపీ.



**గుత్తి నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లోని అనంతపురం రోడ్డు దిల్కు సీన పెట్రోల్ బంక్ పక్కన గుత్తి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపి నిధులతో దాదాపుగా 20 లక్షల రూపాయలతో చేపట్టిన మంచినీటి సరఫరా పైప్లైన్ పనులను బుధవారం గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2014 నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుత్తి పట్టణానికి 170 కోట్లతో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరైన గవర్నమెంట్ 2019లో కోల్పోవడం జరిగింది,తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి ప్రజలకు ఎటువంటి సహాయం చేయకుండా నిలిచిపోయిన సంగతి అందరికీ తెలిసిందే మరల 2024లో అధికారంలోకి వచ్చిన మన కూటమి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పేదలకు అండగా నిలిచేందుకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అందరికీ అండగా నిలవడం జరిగింది.ఈ సందర్భంగా ఈరోజు మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్,ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, పిల్లెలి కృష్ణయ్య, సుధాకర్, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ మాజీ కౌన్సిలర్ సుంకన్న జంగాల సుంకన్న గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు కార్తీక్ ఎంపిక



**అనంతపురం క్రీడలు, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1న నిర్వహించిన జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో కార్తీక్ మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాడ్మింటన్ పోటీలలో కార్తీక్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజేతగా నిలిచారు. అందులో భాగంగా స్థానిక భాష్యం విద్యార్థి కార్తీక్ అండర్ -11 బాలుర విభాగంలో జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో నిర్వహించబోయే జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో కార్తీక్ పాల్గొననున్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన కార్తీక్ ను భాష్యం చైర్మన్ రామకృష్ణ, ప్రిన్సిపల్ బాలకృష్ణ అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం కార్తీక్ కు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్తీక్ తండ్రి మాట్లాడుతూ భాష్యం స్కూల్లో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తారని ఇది చాలా ఆనందదాయకమని కార్తీక్ తండ్రి కొనియాడారు. ఇది కార్తీక్ విజయం ఒకటే కాదు స్కూల్ విజయమని కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జడివో రవివర్మ ,ప్రిన్సిపల్ బాలకృష్ణ ,హెచ్ఎమ్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చుతాం

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి -కొత్తగా 2,357 ఇళ్లకు భూమి పూజ**

**ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం -ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి..మంత్రి సవితమ్మ**



**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** రాజకీయాలకతీతంగా కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ బాధ్యతని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె స్పష్టం చేశారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి రూరల్ మండలంలోని పెడపల్లిలో పేదల సొంతింటి కల నెరవేరుస్తూ లబ్ధిదారులకు ఇంటి తాళాలను అప్పచెప్పారు. ఎన్నికల హామీల్లో భాగంగా సొంత ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఒకేసారి 3,00,192 గృహ ప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ పథకంలో పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఎనిమిది లక్షల ఇళ్లు నిర్మించిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే మూడు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.

**పేదల సొంతంటి కల చిదిమేసిన జగన్**

జగన్ ప్రభుత్వం పేదల సొంతింటి కలల్ని కూల్చేసిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మంజూరు చేసిన 4.73 లక్షల ఇళ్లను తరవాత వచ్చిన జగన్ రద్దు చేశాడన్నారు. జగన్ ప్రభుత్వం ప్రారంభించి మధ్యలో వదిలేసిన ఇళ్లను తమ ప్రభుత్వం కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతంటి కల నెరవేర్చుతామన్నారు. తమకు పేదల సంక్షేమమే ముఖ్యమని, జగన్ మాదిరిగా పథకాలను మధ్యలో వదిలేసే ప్రసక్తేలేదన్నారు.



**ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోండి**

ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్లనే కాకుండా త్వరలో మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 8,086 ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు వెల్లడించారు. సొంత స్థలం ఉన్న ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 30 లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, యూనిట్, బూతు, ఇన్చార్జిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,



# నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ**

**మహిళా వైద్య విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ**

**అకాడమిక్ విభాగం ఎ.ఎమ్.ఎస్. అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ లలిత, కోశాధికారిగా డాక్టర్ శశి కిరణ్**

**ఐఎంఏ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు చేయాలి: డాక్టర్ రవి కృష్ణ**



నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గం.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**:భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం రాత్రి మధు మణి సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు.ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ పనిల్ అధ్యక్ష కార్యదర్శులుగా నంద్యాల ఐఎంఏ ద్వారా చేసిన 146 కార్యక్రమాలను మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా డాక్టర్ మధుసూదనరావు వివరించారు.నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, కోశాధికారిగా డాక్టర్ హరితల తో పాటు మిగిలిన కార్యవర్గంతో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు.నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మాధవి డాక్టర్ సునీత డాక్టర్ శైలజలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులతో డాక్టర్ మధుసూదనరావు ప్రమాణస్వీకారం చేయించారు.నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం ఏ.ఎం.ఎస్. అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి డాక్టర్ లలిత కోశాధికారి డాక్టర్ శశి కిరణ్ లతో పాటు కార్యవర్గ సభ్యులతో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి ప్రమాణం చేయించారు.38 మంది వివిధ పదవీ బాధ్యతలను నంద్యాల ఐఎంఏ లో, 32 మంది మహిళా వైద్య విభాగం బాధ్యతలను, 15 మంది ఏఎంఎస్ విభాగ బాధ్యతలను ఈ సందర్భంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు, నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలకు నంద్యాల ఐ.ఎం.ఏ.కు రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉన్నదని, ఆ పేరు నిలబెట్టుకునేలా నంద్యాల ఐఎంఏ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని, ఐక్యతతో అసోసియేషన్ ను బలోపేతం చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు.ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఐఎంఏ లో నూతన సభ్యులను చేర్చుకుని బలోపేతం చేస్తామని, రాష్ట్రంలో నంద్యాల ఐఏఎస్ ఉన్న ప్రతిష్టను ఇనుమడింప చేస్తామని ప్రకటించారు.మహిళా వైద్య విభాగ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాధవి డాక్టర్ సునీత డాక్టర్ శైలజలు మాట్లాడుతూ తమ మహిళా వైద్య విభాగం ద్వారా విస్తృతంగా వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను ప్రజలలో నిర్వహిస్తామని, వైద్య శిబిరాలను నిర్వహించి సేవలు కొనసాగిస్తామని అన్నారు.నంద్యాల ఐఎంఏ అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్

(ఏ.ఎం.ఎస్.) విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి డాక్టర్ లలిత తమ విభాగం ద్వారా నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలను నిర్వహించి వైద్యులకు



ప్రసంగిస్తున్న నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీనివాసరావు.

ఆధునిక వైద్య విధానాలపై అవగాహన కల్పించి తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు.తదుపరి నంద్యాల గత రెండు సంవత్సరాల కాలంలో వివిధ పదవులలో బాధ్యతలు నిర్వహించిన వైద్యులను నూతన కార్యవర్గం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర పిపిడబ్ల్యు స్కీం వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వినోద్,డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ , అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# బాల్యం నుండే నోటి ఆరోగ్య పరిరక్షణ అలవర్చుకోవాలి.





**నంద్యాల బ్యూరో, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)**:నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాయలసీమ బ్రాంచి ఆధ్వర్యంలో నేడు బాల దంత సురక్ష అనే అంశంపై అవగాహన సదస్సును నంద్యాల సన్ రైజ్ పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐడిఏ రాయలసీమ బ్రాంచి అధ్యక్షులు డా"కురుమేటి కిశోర్ కుమార్, కార్యవర్గ సభ్యులు డా" సునీల్ జాషువా,డా"వరుణ్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ భాస్కర్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుదేశించి డా"కిశోర్ కుమార్ మాట్లాడుతూ బాల్యం నుండే నోటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ రెండు సార్లు దంతధావనం చేయాలని సూచించారు.డా"వరుణ్ మాట్లాడుతూ బ్రష్ చేసే విధానంలో మెలకువలు తెలిపారు.డా"జాషువా పిప్పి పన్ను వివిధ దేశాలు చార్ట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు,25 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రండి

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**






**నంద్యాల బ్యూరో, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)**: పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.బుధవారం న్యూ ఢిల్లీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలతో సమావేశం కాగా ఆ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ నెల 14, 15, 20 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 14, 15, 20వ తేదీలలో 30 వ సి ఐ ఐ భాగస్వామ్య సధస్సు జరుగుతుందని, వేగంగా నడుచే కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకోండని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# కార్తీక మాసం సందర్భంగా శత సహస్ర రుద్రాహెూమం.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**: కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 12 నుండి 14వ తేదీ వరకు నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ శ్రీమతి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ దేవాలయంలో శత సహస్ర రుద్రా హెూమం నిర్వహిస్తున్నట్లు కసెట్టి కృష్ణమూర్తి తెలిపారు. ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేశ్వర శర్మ అర్చకత్వంలో 9 మంది వేద పండితుల చేత హెూమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.14వ తేదీ మహా పూర్ణాహుతి తదుపరి బ్రాహ్మణ ప్రసాద వితరణ ఉంటుందని ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్టాలచెరువు గూడెం దీర్ఘకాలిక భూసమస్య పరిష్కారం దిశగా చర్యలు

**రీసర్వేకు పూర్తి సహకారం అందించాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**: జిల్లాలోని కొట్టాలచెరువు గూడెంలో దాదాపు నలభై సంవత్సరాలుగా పరిష్కారం కాని భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ గూడెం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, తహసీల్దార్ రత్నరాధిక, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కొట్టాలచెరువు గూడెంలో భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రీసర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వే ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు. గూడెంలో ఉన్న దీర్ఘకాలిక భూవివాదాలను సమూలంగా పరిష్కరించేందుకు జిల్లా పరిపాలన కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. ఈ క్రమంలో రీసర్వే బృందాలను నియమించామని సర్వే ప్రక్రియలో గిరిజనులు పూర్తి సహకారం అందించాలన్నారు. గతంలో రీసర్వే పూర్తి చేయడానికి ఆరు నెలల సమయం పట్టేదని, కానీ ప్రస్తుతం ఆధునిక సాంకేతికతను వినియోగించి మూడు నెలల వ్యవధిలోనే సర్వే పూర్తి చేయగలుగుతున్నామన్నారు. సర్వే అనంతరం తుది ఆర్.ఓ.ఆర్ ఉత్తర్వులు జారీ కాగానే లబ్ధిదారుల పేర్లతో రికార్డులు నమోదు అవుతాయన్నారు. తద్వారా అడంగల్, 1–బి, పాస్‌బుక్, రాజముద్ర పత్రాలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. రికార్డులో పేరు నమోదు కావడం వలన రైతులు ఈ–క్రాప్ బుకింగ్, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల లబ్ధిని సులభంగా పొందగలుగుతారన్నారు. ప్రస్తుతం రికార్డుల్లో పేర్లు లేని రైతులు కూడా నష్టపోకుండా చూసుకుంటున్నామన్నారు. అయితే రికార్డుల్లో పేరు నమోదు అయితే మరింత ఆర్థిక లబ్ధి పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు.కొట్టాలచెరువు గ్రామంలోని 393.78 ఎకరాల భూమిని త్వరితగతిన రీసర్వే పూర్తి చేసి లబ్ధిదారుల పేర్లలో నమోదు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద పంట పొలాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 56 మంది చెంచు కుటుంబాలకు గృహ పత్రాలను పంపిణీ చేసి గృహప్రవేశాలు నిర్వహించారు. పట్టాలు పొందిన భూములను ఇతరులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ కొట్టాలచెరువు గూడెంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా పరిష్కారం కాని భూసమస్యలపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి పునరావాసం, భూ హక్కుల పత్రాలు అందించే దిశగా కృషి చేస్తున్నారన్నారు. ఈ రీసర్వే ద్వారా గిరిజనులకు శాశ్వత హక్కులు లభిస్తాయని అన్నారు. అలాగే పెచ్చెరుగు గూడెం నుంచి వచ్చిన గిరిజనులకు సాగు చేసుకునే భూములు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# ఇమాములు.. మౌజన్లు వేతనాలకు రూ. 90 కోట్లు విడుదల

**చంద్రబాబు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే జీవో**

**మైనారిటీల పక్షం.. కూటమి ప్రభుత్వం**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్)**: రాష్ట్ర%శీ% లో మైనారిటీల సంక్షేమం, సాధికారిత కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది,రేపే ఇమాములు మౌజాన్లకు వేతనాలు మంజూరు చేస్తాను... చంద్రబాబు ప్రకటన... తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభికుల హర్షద్వానాల మధ్య ఇచ్చిన హామీ.. హామీ ఇచ్చిన 24 గంటల్లోపే ఇమాములు మౌజన్ల కు వేతనాల చెల్లింపుకు రూ. 90 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది.బుధవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి వాడ్రేవు వినయ్ చంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు జగన్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన 2024 ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించిన వేతనాలు చెల్లించేందుకు కూడా నిధులు విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. 2024 జూలై నుంచి డిసెంబర్ వరకు ఇమాములు,మౌజన్ లకు రూ. 45 కోట్లు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో విడుదల చేసి వారి వారి అకౌంటులకు జమ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల వేతనాలతోపాటు, గత ప్రభుత్వం చెల్లించకుండా పెండింగ్ లో పెట్టిన మూడు నెలల వేతనాలను కూడా కూటమి ప్రభుత్వం ఒకేసారి చెల్లించేందుకు రూ.90 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతి చంద్రబాబు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు ఒక విజయంతో చేస్తున్న కృషి రాష్ట్రంలోని మైనార్టీలు ఎప్పటికీ మరువలేరని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ ల సంక్షేమాన్ని పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతుందని అన్నారు.ఇమాములకు,మౌజాన్లకు గౌరవ వేతనం చెల్లింపుకు టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు శ్రీకారం చుట్టారని, అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక పక్క చెల్లింపుల్లో జాప్యం, మరోపక్క నెలల తరబడి చెల్లింపులు నిలిపివేశారని విమర్శించారు. మైనారిటీ సంక్షేమ దినోత్సవం లో ఇచ్చిన హామీని కేవలం 24 గంటల లోపే నెరవేర్చి, రూ. 90 కోట్లు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ముస్లిం సమాజం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# ఇసుక తవ్వకాలు, రవాణా, విక్రయాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్)**: జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా, విక్రయాల్లో పూర్తి పారదర్శకతతో చర్యలు చేపట్టి ప్రజలకు ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబరులో ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా మైనింగ్ అధికారి వేణుగోపాల్, కేసీ కెనాల్ ఈఈ ప్రతాప్, ఆర్టీఓ శివారెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, గ్రౌండ్ వాటర్ అధికారి రఘురాం తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగకుండా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మాత్రమే జరగాలన్నారు. తవ్వకాలు, రవాణా, నిల్వ మరియు విక్రయం మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని ఆళ్లగడ్డ, ఆత్మకూరు, బనగానపల్లి, నందికొట్కూరు మరియు నంద్యాల మండలాల్లో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ల రీన్యువల్ అంశాలను సమీక్షిస్తూ అందులో ఆళ్లగడ్డ మరియు నంద్యాల స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వలు లేకపోవడం, పలు ఫిర్యాదులు రావడం, రికార్డుల నిర్వహణలో లోపాలు ఉన్న కారణంగా వాటి రెన్యువల్‌కు అవకాశం లేదని కలెక్టర్ తెలిపారు. నంద్యాల స్టాక్ యార్డ్ డిపో హెూల్డర్‌ను పిలిపించి విచారణ జరపాలని మైనింగ్ ఎడిని ఆదేశించారు. ప్రజలకు ఇసుక సకాలంలో అందుబాటులో ఉండేలా సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, అందరికీ సమానంగా ఇసుక అందేలా చూడాలన్నారు.ప్రతి స్టాక్ యార్డ్ పాయింట్‌పై తరచూ తనిఖీలు జరిపి రికార్డులు సమగ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. డోన్ పట్టణంలో కొత్త ఇసుక స్టాక్ యార్డు ఏర్పాటుకు టెండర్లను పిలవాలన్నారు. మైనింగ్ శాఖ అధికారులు చురుకుగా వ్యవహరించి, జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలు సమర్థవంతంగా కొనసాగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో దిగువ స్థానంలో ఉంచకుండా క్రమబద్ధంగా పనులు చేపట్టాలన్నారు. రహదారుల ఇరువైపులా ఉన్న మైనింగ్ గుంతల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## ఆర్టీసి బస్సుకు తప్పిన పెను ప్రమాదం




**మల్లాపూర్ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం ఆర్టీసి బస్సుకు పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల నుంచి నిర్మల్ వెళ్తున్న బస్సు వెనక టైర్ల మద్యలో బండరాయి ఇరుక్కోవడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సుని ఆపారు. రోడ్డుపై రైతులు ఆరబోసిన దాన్యంపే తాటిపత్రలు కప్పి వాటిపైన బండరాయిని ఉంచడంతో ఎదురుగా వస్తున్న వాహానానికి సైడ్ ఇవ్వబోయే క్రమంలో బస్సు దాన్యం కుప్పపై ఉంచిన బండరాయిపైకి ఎక్కడంతో ఈ ప్రమాదం సంభవించింది. స్థానికుల సహాయంతో రాయిని తొలగించారు. డ్రైవర్ అప్రమత్తతతో బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

# మహాత్మా మన్నించు..!!!

**మల్లాపూర్ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఒక స్త్రీ అర్ధరాత్రి స్వతంత్రంగా రోడ్డు మీద తిరిగినపుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని ఆనాడు మహాత్మాగాంధీ గారు చెప్పారు. కానీ నేడు జరుగుతుందేంటి ఒక స్త్రీ అర్ధరాత్రి కాదు గద పట్టపగలు కూడా రోడ్డు మీద తిరగలేని పరిస్థితి ఉంది. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని హామిలు ఇచ్చే నాయకులు ఒక మహిళా స్వశక్తితో ఎదుగుతుంటే ఓర్వలేని పురుష సమాజం మనది. ఒక మహిళకు అడుగడుగున అడ్డంకులు ఎన్నో, కింది నుండి పైదాక చూసే కళ్లు ఎన్నో, ఆమె కుటుంబ పోషణ కోసం ఒక జాబ్ చేస్తే నా కోరిక తీరుస్తావ లేదా లేకపోతే నిన్ను నీ పదవి నుండి తొలగిస్తాను అని బెదిరించే ఖద్దరు బట్టల మాటున దాగిన కామాందులు ఎంతోమంది. ఈ విషయాలు ఇంట్లో చెప్పుకోలేక ఖద్దరు బట్టలకు




లొంగక కుటుంబ పరిస్థితుల దృష్ట్యా అందరిని ఎదిరిస్తూ, బాదలను దిగమింగుతూ బాధ్యతలను నిర్వహిస్తున్న మహిళ మణులు ఎందరో వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. పురుషాధిక్యత లోకంలో మహిళలకు ఎన్నో ఎన్నో అవమానాలు.

గత రెండు రోజులుగా ఒక మహిళా తనకు జరుగుతున్న అన్యాయం మీద రేగుంట గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు దర్నా చేస్తున్న కూడా కనీసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కోరుట్ల ఎమ్మెల్యే ఇప్పటివరకు కూడా స్పందించకపోవడం సిగ్గుచేటు.

బిఆర్ఎస్ పార్టీకి సపోర్ట్ చేసిందని, కాంగ్రెస్ పార్టీ వారు సస్పెండ్ చేస్తే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా ఇప్పటివరకు ఈ విషయంలో స్పందించకపోవడం విడ్డూరం.

## ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### మేడిపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్




**కోరుట్ల, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మేడిపెల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద మోసపోకుండా, ప్రభుత్వం ప్రారంభించిన సెంటర్లలోనే ధాన్యం అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం వడ్లు, మొక్కజొన్న అన్నిటినీ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మార్గం నరసారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, యూత్ సభ్యులు మార్గం నవీన్ మధుకర్, రాజేందర్, ప్రవీణ్, రాజు, భీమేష్, ఐకెపి సిబ్బంది, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి




**మల్లాపూర్ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ గ్రామానికి చెందిన పడాల రాజశేఖర్ కు 24000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, మొగిలిపేట్ గ్రామానికి చెందిన ధోనికేనా రమ్యకు 14000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మల్లాపూర్ మండల బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారి నిధుల నుండి మంజూరైన నిధులను బాధిత కుటుంబాలకు అందజేసామని అన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి అండగా నిలిచి వైద్య ఆరోగ్య సమస్యల కారణంగా ఆర్థిక సహాయనిధిని అందజేస్తు ఇట్టి నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు గడ్డం నర్షారెడ్డి,ఎర్ర రాజు, కోలా రాజేందర్,మొరపు జలపతి, జోగినాపెల్లి లక్ష్మారెడ్డి, మొరపు జలపతి, మండ స్వామి, శివరాత్రి వెంకటేష్, మొగిలిపేట్ పట్టణ ఉపాధ్యక్షులు మొరపాక ధర్మరాజు మొగిలిపేట బీజేపీ సీనియర్ నాయకులు పీట్ల సాయిరాం, వనతడుపుల రమణ, మోకు లచ్చన్న, రామదాసు, బంటు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)**



సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా తేది: 14-11-2025 రోజున మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారి నేతృత్వంలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది:14-11-2025 రోజున జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయడానికి చెయ్యాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందన్నారు.ఈ పాదయాత్రలోయువతీయువకులు, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు, మహిళలు పెద్ద ఏతున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయగలరని సూచించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి యం.రంజిత్ రెడ్డి . కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు



**రాయికల్ పట్టణం,నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థి, విద్యార్థినీలకు అక్రమ దత్తత, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మ్యాకల దివ్య మాట్లాడుతూ అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు. అలా చేయడం వల్ల భవిష్యత్‌లో వారు అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య, మానసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారు
బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు పిల్లల దత్తత చాలా సులభం అని, ప్రభుత్వమే ఆ అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దత్తత తీసుకోవాలని, అవిధంగా చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్ లు యూసుఫా బేగం, అన్నపూర్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098- ఆరుట్ల రజిత, పి. భూమేష్ ఎన్ జి ఓ, బి నాగేంద్రప్రసాద్, విఓఏ లు మోరపు విజయ, చల్ల నవత, మహిళలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### కలెక్టరేట్లో కొనుగోలు కేంద్ర నిర్వాహణపై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి సివిల్ సప్లై మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖ, డి ఆర్ డి ఏ, అధికారులతో కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు
ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని, జిల్లాలోప్రస్తుతం వాతావరణ అనుకూల ప్రభావంగా ఉన్నందున కొనుగోలు వేగం పుంజుకుని రైతులకు లబ్ధి చేకూర్చాలన్నారు. 69 రైస్ మిల్లుల వద్ద ఒక రెవెన్యూ ఆఫీసర్ నియమించి లారీల దిగుమతి పర్యవేక్షణ చేసే విధంగా కార్యాచరణ తయారు చేయాలన్నారు.. అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం స్టాక్ ఉన్న టార్పలిన్ వివరాలను సమగ్ర సమాచారంతో ఫార్మాట్ రూపొందించాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద



హమాలీలను పెంచి వేగంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ ఉన్న మండలాలలో రైతులు ధాన్యం శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా లారీల విషయంలో సంబంధిత ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. సీఎంఆర్ పెండింగ్ విషయంలో పౌరసరఫరాల అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి డి



శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌర సరఫరాధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పైసలు ఇవ్వకుంటే పంచాయతీ ఆఫీస్ బాగుచేయను

### ఇందిరామ్మా ఇంటికి 50,000/-రూపాయలు తీసుకుంటున్న సెక్రటరీ అశోక్

**చిల్లపచేడ్ నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
చిల్లపచేడ్ మండలం గంగారాం గ్రామంలో పంచాయతీ సెక్రటరీగ విధులు నిర్వర్తిస్తున్నాడు సెక్రటరీ అశోక్ సార్ ఆఫీస్ చుట్టుపక్కల గడ్డి మరియు మోరి వాటర్ వస్తున్నాయి కొద్దిగా సాఫ్ చేపియండి సార్ అని అడుగుతే మీరు డబ్బులు ఇవ్వండి చేపిస్తా అంటున్నాడు మరియు ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయండి సార్ అని అడుగుతే ముగ్గు పొసే ముందు 50,000/-రూపాయలు ఇవ్వండి పైసలు ఇవ్వకుంట్టే మీకు ఒక్క బిల్ రాకుండా చేస్తా అని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు రాష్ట్రప్రభుత్వం పేదవారికోసం పథకాలు పెడితే మధ్యలో ఇలాంటి రబందులాగా పీక తింటున్నారు పథకాలు పేదవారికి అందకుండా చేస్తున్న ఇలాంటీ సెక్రటరీ అశోక్ మా ఊరికి వద్దు రాష్ట ప్రభుత్వం ఉచిత పథకాలు పెడితే పేదలకు అందకుండ చేస్తున్న సెక్రటరీ అశోక్ పై న్యాయ పరమైన చర్యలు తీసుకొని పేదలకు న్యాయం జరిగేలాగా సెక్రటరీ అశోక్ పై అనర్హత వేటు వేయాలని గంగారాం గ్రామ ప్రజలం కోరుకుంటున్నాము లేని పక్షంలో కలెక్టర్ గారిని కూడా కలుస్తామని హెచ్చరిస్తున్నాము




# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్



**కోరుట్ల, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు..సిసిఎస్ సిఐ ఎం.శ్రీనివాస్, సిబ్బంది, కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవిల ఆధ్వర్యంలో ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో, రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 210 గ్రాముల గంజాయి రెండు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు మాట్లాడుతూ గంజాయిని ఎవరు సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కలివి వనం' సినిమా పోస్టర్ ఆవిష్కరణ



**కోరుట్ల, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని కేరళ (ఇ.మీ) హైస్కూల్ లో బుధవారం "కదిలి వనం" సినిమా పోస్టర్ ను పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ బారి చేతుల మీదుగా సినిమా డైరెక్టర్ రాజ్ నరేంద్ర ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా సినిమా దర్శకుడు మాట్లాడుతూ 'కలివి వనం' సినిమా అడవుల సంరక్షణ గురించి విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించే విధంగా, అడవుల ప్రాముఖ్యతను, వాటిని రక్షించాల్సిన బాధ్యతను అందరూ తెలుసుకోవాలని పాఠశాల విద్యార్థులతో తీసిన సినిమా అని, ఈ సినిమాను పిల్లలు, పెద్దలూ అందరూ చూడాల్సిన సినిమా అని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ బారి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి లోకంలో నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందనీ, విద్యార్థులకు కూడా సమాజం, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూ మన తెలంగాణ భాష, యాసతో పాటు మన తెలంగాణ కళాకారులతో నిర్మించిన సినిమా అని, నేడు మనం అడవులను రక్షించడం ద్వారా రాబోయే తరాలకు ఆయువు అందించిన వారము అవుతామని, అడవుల గొప్పదనం, ప్రకృతిని కాపాడు కోవాల్సిన బాధ్యతను విద్యార్థులకు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో 'కలివి నవం' సినిమా దర్శకుడు శ్రీ రాజ్ నరెంద్ర, నిర్మాతలు మల్లిఖార్జున్ రెడ్డి, కోలాన్ విష్ణువర్ధన్ రెడ్డి, సాంకేతిక నిపుణులు, పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ బారి, ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బారి, ఛైర్మన్ ఎంఎ హాది, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల్లో పాల్గొన్న పొలాస అగ్రికల్చర్ విద్యార్థులు





**కోరుట్ల, నవంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ సూచనలతో పొలాస అగ్రికల్చర్ విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా పథం..ఆరోగ్య రథం అనే ఫ్ల కార్డులు ప్రదర్శించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కట్కాపూర్ లో బాల్యవివాహ రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలి.

## - స్పెషల్ ఆఫీసర్ రాఘవులు



**రాయికల్ పట్టణం,నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** బాల్య వివాహ రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ఒక చర్చా కార్యక్రమం జరిగింది అనంతరం గ్రామస్తులకు బాల్య వివాహాలు, మహిళా సాధికారత మరియు సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి సమాచారం అందించారు ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ అశ్విని, స్పెషల్ ఆఫీసర్ రాఘవులు, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, మాజీ సర్పంచ్ ముద్దసాని రాజమౌళి, కారోబార్ లక్ష్మణ్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, అంగన్వాడి టీచర్లు నాగరత్న ,రాధా సంధ్యారాణి, ఆశా కార్యకర్త గంగవ్వ, మహిళా సంఘాల సభ్యులు సుజాత, భాగ్యలక్ష్మి , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ పాఠశాల విద్యార్థినిలు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక



**రాయికల్ పట్టణం, నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి జిల్లా పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ విద్యార్థినులు.ఇటీవల జగిత్యాల జిల్లాలోని ఎస్. కె. ఎన్. ఆర్. డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఓ శశిప్రియ హై జంప్ లో గోల్డ్ మెడల్, టి. అనూష జావెలిన్ నందు సిల్వర్ మెడల్ పి శిరీష డిస్కస్‌త్రో లో బ్రాంజ్ మెడల్ సాధించి ఈ నెల 12వ తేదీన కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో జరిగే ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.కిరణ్ పిడి క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి.**

**తాసిల్దార్లు తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి.**

**కొల్చారం మండలంలో సత్య సాయి రైస్ మిల్, వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర పరిశీలనలో కలెక్టర్ వెల్లడి**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12( రిపబ్లిక్ న్యూస్)** వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు.రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు.ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అనంతరం వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.

రైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు.వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి



ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో బేటీబచావో బేటీ పఢావో

# కేంద్రప్రభుత్వ పథకం బాలబాలికలకు వజ్రాయుధం...

## -జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్

**రాయికల్ పట్టణం, నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలపై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు, స్కూల్ లోని పిల్లలకు అవగాహన కల్పించారు. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై, బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు



శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ



పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యల గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాల బాలికలు మత్తు కి బానిస కావద్దని, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100 సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూపతిపూర్ లో మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చెయ్యాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతి



**రాయికల్ పట్టణం, నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన 42 కుటుంబాలు గత కొన్ని సంవత్సరాల నుండి నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా భూపతిపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు సమాజ సేవకులు ఆర్ఎంపీ డాక్టర్ నలువల రాము ఎమ్మెల్యే వినతిపత్రం అందజేయడం జరిగింది

దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో ఈ నీటి సమస్యకు పరిష్కారం చూపుతానని వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 42 కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు

# ఖబర్దార్ రేవంత్ రెడ్డి స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే ఉద్యమాలు కొనసాగిస్తాము

## -అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాయికల్ మండల కార్యదర్శి మనోజ్ కుమార్



**రాయికల్ పట్టణం, నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోక నిరసన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్లో ఉంచిన రూపాయలు 8,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్షిప్‌ల కారణంగా మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు పై చదువులు కొనసాగించాలంటే స్కాలర్షిప్‌లు రాకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల నుండి సర్టిఫికెట్ల కోసం అదనపు రుసుములు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు"ఖబర్దార్ రేవంత్ రెడ్డి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే, నీ గద్దె దింపే వరకు విద్యార్థి పరిషత్ ఉద్యమాలు కొనసాగిస్తాం" అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్, కార్తీక్, సంజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తటల్ వాయ్ లో బేటి బచావో బేటి పడావో

## బాల్యవివాహాలు చేయొద్దు -సఖి కేంద్రం సైకో స్పెషల్ కౌన్సిలర్ గౌతమి




**రాయికల్ పట్టణం, నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యంగా బేటి బచావో బేటి పడావో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలము తాట్లవాయి గ్రామం హైస్కూల్లో,గ్రామపంచాయతీ ఆవరణలో పిల్లలందరికీ, గ్రామప్రజలకు బాల్య వివాహాలపై సఖి కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, కుటుంబ వ్యవస్థలో బాలికలకు కలిగే ఇబ్బందుల పై వారికి అవగాహన కల్పించడం జరిగాయి అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయిల వివాహ వాయసు 21 సంవత్సరాలు ని%శీ%డి ఉండాలని లేనిపక్షంలో ఆ పెళ్ళికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షకు అర్హులని రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా, సమాజంలో బాలికలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్స్ కాల్ చేసి వాళ్ళ సమస్య పరిష్కరించుకోవాలని మాట్లాడడం జరిగాయి




చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్1930 దివ్యాంగులం మరియు వయోవృద్ధులు టోల్ ఫ్రీ నెంబర్స్ కూడా వారికి వివరించడం జరిగింది. అందరితో ప్రతిజ్ఞ చేయించడం. స్కూళ్లలో పాంప్లెంట్లు అతికించడం, గ్రామపంచాయతీ ఆవరణలో కూడా పాంప్లెంట్ అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్స్ ఉపాధ్యాయ బృందం, స్ఎంసీ చైర్మన్ పాలెపురక్షిత తాజా మాజీ సర్పంచ్ సాగరిక అంగన్వాడి టీచర్ సుజాత,చిట్టమ్మ కారోబార్ మహిపాల్ గ్రామ ప్రజలు బాల బాలికలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# క్యాన్సర్ వైద్యశిబిరానికి అపూర్వ స్పందన



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 12 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు పట్టణంలోని రోటరీక్లబ్, మానవత స్వచ్చంధ సంస్థ , తిరుపతి స్వీమ్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన క్యాన్సర్ వైద్యశిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరాన్ని జూనియర్ సివిల్‌జడ్జి వంశీకృష్ణ హాజరై , జ్యోతి వెలిగించి ప్రారంభించారు. స్వీమ్స్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో పింక్ బస్సులో పరీక్షలు నిర్వహించారు. 150 మంది హాజరై పరీక్షలు చేసుకున్నారు. అవసరమైన వారికి వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నానబాలకుమార్, కార్యదర్శి రాజారెడ్డి, మానవత సంస్థ అధ్యక్షుడు నారాయణరెడ్డి, స్వీమ్స్ డాక్టర్ ఏవి.చైతన్యభాను, పీఆర్‌వో చంద్రమోహన్‌తో పాటు క్లబ్ మెంబర్లు , డాక్టర్లు ప్రభాకర్, శరణ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన ఆనంద్




**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 12 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు మండలంలోని చంద్రమాకులపల్లె హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆనంద్ అండర్-17 ఫుట్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకట్రమణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చంద్రమాకులపల్లెకి చెందిన గంగులప్ప, భూదేవిల కుమారుడు ఆనంద్ పలమనేరులో జరిగిన జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలో ఆనంద్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిడి మురళి, ఉపాధ్యాయులు వెంకట్రమణారెడ్డి, రమణమ్మ, మణి, శంకర్‌రెడ్డి, రఘు, సుజాతలు క్రీడాకారుడు ఆనంద్‌ను , వారి కుటుంబ సభ్యులను సన్మానించారు.

# రాయికల్ మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు

## 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ

### -జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం,నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10లక్షలతో భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలతో, వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో,కట్కాపూర్ గ్రామంలో 10 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున,ఎంపీడీఓ చిరంజీవి ఎంపీవో సుష్మ ఎ ఇ ప్రసాద్ పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి రాజలింగం ముత్యం రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు బోర్నపెల్లి కోల శ్రీనివాస్,గన్నేరాజిరెడ్డి రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిన్ పెల్లి తిరుపతి గౌడ్ మాజీ ఎంపీపీ సురేందర్ నాయక్ రాయికల్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పొజి మహేంద ర్ బాబు అచ్యుత రావు,ముకీద్ ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, రాజమౌళి జక్కులచంద్ర శేఖర్ రవి ముద్దసాని రాజమౌళి రమణ రావు జాన గోపి రాజేశం అనుపురం శ్రీనివాస్ నర్సయ్య శ్రీనివాస్ మాజీ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి,మోహన్ రావు రవి గౌడ్ రాజేందర్ రెడ్డి రాజు మహేష్ లక్ష్మణ్ మల్లేశం రాజు ఆంజనేయులు అధికారులు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు రాయికల్ ఎస్సై సుధీర్ రావు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**అన్నమయ్య్య.న నవంబర్ 12 రిపబ్లిక్ న్యూస్** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷-లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించండానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# రాయికల్ గుడేటి రెడ్డి సంఘంలో ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను పంపిణీ

### -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం,నవంబర్ 12, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య దళారులు లేకుండా నేరుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చేరునట్లు ఎలాంటి అడ్డంకు లేకుండా మీ చేతికి డబ్బు అందించే విధంగా ముఖ్యమంత్రి చేయడం అదృష్టంగా బావి%శీ%చాలని తెలంగాణలో అన్ని రంగాల్లో ముందు తీసుకెళ్తున్నాడని ఈ మధ్యలో జగిత్యాల జిల్లాపై దృష్టి సాధించి అధిక నిదూలు ఇన్నాడని ఆయన అన్నారు రాజకీయ జీవితంలో నా ప్రత్యర్థులు ఎన్నో విదాలు నాపై బురద చల్లుతూన్నారని నేను దాన్ని పట్టించుకోని వారి విజ్ఞత కే వదిలేస్తున్నానాని నాకు నియోజకవర్గం అభివృద్ధి జరగాలి దానికోసం ఎన్నిటికైనా త్యాగం చేసి నా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 8 లక్షల 82వేల రూపాయల విలువగల చెక్కులను,37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 37 లక్షల 4వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్ ఎమ్మార్వో నాగార్జున ఎంపీడీఓ చిరంజీవి రాయికల్ సింగల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు మాజీ వైస్ చైర్మన్ గంగ్ర రమాదేవి ప్రముఖ ఏ వన్ కాంట్రాక్టర్ అచ్యుత రావు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రాయికల్ మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ బోర్నపెల్లి కోల శ్రీనివాస్ రవీందర్ రావు గన్నె రాజిరెడ్డి పడిగేలా రవీందర్ రెడ్డి కిష్టంపేట సిరిపురం సత్తయ్య మాజీ సర్పంచ్ లు కౌన్సిలర్ లు ఎంపిటిసి లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం

## గృహాలను ప్రారంభించిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే గుమ్మనూరు



**అనంతపురం సంక్షేమం, నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**
గుత్తి పట్టణ పరిధిలోని నెమతాబాద్ హౌసింగ్ లేఔట్ లో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశ జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పాల్గొని సామూహికంగా లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి తాళంచెవిలను అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, తదితరులు లబ్ధిదారుల ఇళ్ల ముందు మొక్కలు నాటారు.

### సొంతింటి కలను నెరవేర్చాం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమాన్ని పెద్దఎత్తున అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబాలు కలలుగన్నది ఈరోజు నెరవేరిందన్నారు. ఒకటిన్నర సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరికి ఇళ్లు ఉంటేనే వారి కుటుంబాలు బాగుంటాయనే మంచి ఉద్దేశంతో మధ్యలోనే ఆగిపోయిన ఇళ్లను నిర్మించి ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల గృహాలకు ఖర్చు రూ. 7,500 కోట్లు చేశారని, నియోజకవర్గానికి సంబంధించి 1,300 ఇళ్లు నిర్మాణానికి రూ. 4.34 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో రూరల్ లో మూడు, అర్బన్ లో రెండు సెంట్లు ఇచ్చి ఇల్లు కట్టుకునే అవకాశం కల్పిస్తున్నారన్నారు. సొంత ఇంటి కల నెరవేరడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేసి తల్లికివందనం, 3 గ్యాస్ సిలిండర్ లు, పెన్షన్లు, ఇతర పథకాలు అమలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కాలనీల వారికి పైపులైన్ వేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు.

### గుత్తి ప్రజలకు పెన్నా నది నీరు అందిస్తాం

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమాన్ని పెద్దఎత్తున అందించాలని 3 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాకు 71,508 ఇల్లు మంజూరు కాగా, ఐదేళ్లలో 37,994 మాత్రమే కట్టారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 వేల ఇళ్లు కట్టామన్నారు. ఇంకా ఆగిపోయిన ఇళ్లు మార్చిలోపు పూర్తి చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ఉచిత బస్సు, 3 సిలిండర్లు అందిస్తున్నాం.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తల్లికివందనం కింద ఆర్థిక సహాయం చేశారని, డిఎస్సి కింద ఉపాధ్యాయులను నియమించారని, ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీలో రోడ్లు వేసేందుకు ఎంపీ ల్యాడ్స్ ద్వారా రూ. 10 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నామన్నారు. ఇక్కడి సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామన్నారు. గుత్తి కోటకుపైకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గుత్తి పట్టణంకు పామిడిలోని పెన్నా నది నుంచి నీరు తీసుకువచ్చేలా చూడాలన్నారు.

### జిల్లాలో మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేస్తాం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకటిన్నర సంవత్సరంలో 3 లక్షల ఇళ్లులు పూర్తి చేసుకోవడం జరిగిందని, జిల్లాలో 9,954 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఈరోజు ఇంటింటికి గృహప్రవేశాల కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవేకాకుండా చాలా ఇళ్లు రకరకాల దశల్లో ఉన్నాయని, ఇవి పూర్తి చేసుకునేందుకు రాబోయే 3, 4 నెలలు అవకాశం ఉందని, 2026 మార్చిలోపు ఇప్పటికే మంజూరైన ఇళ్లు అన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాని తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి నూతన పథకం అమలు అవుతుందన్నారు. ఇంతకుముందు పిఎంఏవై 1.0 కింద హౌసింగ్ సంబంధించిన పథకం అమలులో ఉందని, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండవ స్కీమ్ కి వెళ్తున్నామని, కాబట్టి ఇప్పటికే మంజూరులు తీసుకున్న ఇళ్లన్నీ మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయాలని, వీలైనంతవరకు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేయాలన్నారు. తర్వాత నూతన పథకంలో కొత్త వాళ్లకి పిఎంఏవై అర్బన్ కింద, ఆవాస్ 1, ఆవాస్ ప్లస్ సర్వేలో భాగంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరికైతే స్థలం ఉండి ఇల్లు లేని



పరిస్థితి ఉంటే వివరాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అహుడా, అర్బన్ డెవలప్మెంట్ కింద అర్బన్ ఏరియాలో నిధులు వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఇళ్ళు తీసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఇచ్చిన హామీలను అమలు చేసాం

ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ పేదలకు పండుగ వాతావరణంలో ఇళ్లను కట్టించి అందించారని, సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను 90 శాతంపైగా హామీలను అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, డాక్టర్ హిమబిందు, హౌసింగ్ పీడీ శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పుణ్యవతి, హౌసింగ్ డిఈ షాషావలి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఏఈ సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

**నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చిపోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్



ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ది చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

-------

# ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

## టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ -పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్

న్యూఢిల్లీ, **నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్



సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ ఢిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

# ఆచార్య కొలకలూరి ఇనాక్ కి గురజాడ పురస్కారం

## 30న ప్రదానం చేయనున్నట్లు కమిటీ నేతల వెల్లడి

విజయనగరం, **నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):**



ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మీగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయి లో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంధ్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

# ఏపీ పర్యటనకు ప్రధాని మోదీ

**ఈ నెల 19న శ్రీసత్యసాయి జిల్లాకు ప్రధాని రాక**

**సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్న మోదీ**

**ఈ నెల 22న సత్యసాయి వర్సిటీలో స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి**

**ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము తిరుచానూరు సందర్శన**

**నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోమారు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ నెల 19న ఆయన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి రానున్నారు. పుట్టపర్తి సత్యసాయి శత జయంత్యుత్సవాలలో పాల్గొనేందుకు మోదీ ఏపీకి వస్తున్నారు. ఉదయం 9 గంటలకు పుట్టపర్తికి రానున్న ప్రధాని.. వేడుకల్లో పాల్గొని రెండు గంటల తర్వాత తిరిగి వెళ్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

మరోవైపు, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా ఆంధ్రప్రదేశ్ కు రానున్నారు. సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఈ నెల 22న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాష్ట్రానికి రానున్నారు. ఈ నెల 23న జరిగే స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు,



పలువురు ఇతర రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు పాల్గొంటారు.

**హిల్ వ్యూ స్టేడియంలో ఉత్సవాలు..**

సత్యసాయి శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెల 13 నుంచి 23 వరకు పది రోజుల పాటూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. జయంతి ఉత్సవాలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వేడుకల ఏర్పాట్లపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తాజాగా మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అజయ్‌జైన్ పాల్గొన్నారు. అనంతరం స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీతో కలిసి మంత్రి అనగాని ప్రసాద్ పరిశీలించారు.

**తిరుచానూరుకు రాష్ట్రపతి ముర్ము..**

ఈ నెల 17 నుంచి 25 తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ అధికారులు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పరిసరాలతో పాటు పద్మసరోవరం, హోల్డింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈవో సూచించారు. దాదాపు 600 మంది పోలీసులు, 700 మంది టీటీడీ సెక్యూరిటీ , 900 మంది శ్రీవారి సేవకులు, 2 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు సేవలు అందిస్తారని ఈవో తెలిపారు.

# తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఇవో

## ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు -మాజీమంత్రి దేవినేని విమర్శలు

అమరావతి, **నవంబర్ 12,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని



తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు.